R.N.I. NO. APTEL/2017/73449

ప్రజాహితం సామాజిక

# చైతన్యం

తెలుగు దినపత్రిక

కర్నూలు:ఆంధ్ర ప్రదేశ్ | బుధవారం 10 జూన్ 2026 | వెల: రూ.5/ | పేజీలు: 08 | సంపుటి:09 సంచిక: 340



విలేకరులు కావలెను
ఆంధ్రప్రదేశ్ లో
అన్ని జిల్లాల వారీగా
ఇన్ చార్జ్‌లు
నియోజకవర్గ మండలాల
పరిధిలో పనిచేయుటకు
విలేకరులు
కావలెను.
9885194334


## స్టీల్ ప్లాంట్ మృతుల కుటుంబాలకు
# 25 లక్షల పరిహారం

గాయపడ్డ వారికి 10 లక్షల చొప్పున సాయం

ప్రమాదఘటన జరగ్గానే కేంద్ర మంత్రుల రాక

మంత్రి లోకేశ్ వెల్లడి



2లో..





2లో..

## డిజిలైటేజషన్, ఎఐలదే కీలక భూమిక

విద్యార్థులను సవాళ్లకు సన్నద్ధం చేయాలి

టెక్నాలజీని అందిపుచ్చుకుంటూ సాగాలి

విక్రమ సింహపురి స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల నజీర్ పిలుపు

విశ్వవిద్యాలయం గత పదిహేడేళ్లుగా నాణ్యమైన విద్య, పరిశోధన, సామాజిక సేవల ద్వారా విశేష ప్రగతి సాధించిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయం ఇటీవల నాక్ నుంచి 3.23 సీజీపీఏతో 'ం' గ్రేడ్ సాధించడం గర్వకారణమని ప్రశంసించారు.

2లో..





## విశాఖ స్టీల్ ప్లాంట్ దుర్ఘటన
# బాధాకరం

ఘటనపై ముగ్గురు నిపుణులతో కమిటీ ఏర్పాటు

### బాధితులను పరామర్శించిన డిప్యూటి సిఎం పవన్

విశాఖపట్నం: విశాఖ ఉక్కు కర్మాగారంలో మెటల్ లిక్విడ్ లాడిల్ పేలి ఎనిమిది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. మంగళవారం విశాఖకు చేరుకున్న ఆయన, మొదట ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను పరామర్శించారు. అనంతరం స్టీల్ ఎ÷-లాంట్ పరిధిలోని ప్రమాద స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి, యాజమాన్యంతో మాట్లాడారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ ఘోర ప్రమాదంపై సమగ్ర దర్యాప్తు కోసం ముగ్గురు నిపుణులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేశామని, త్వరలోనే ఈ కమిటీ ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. ఆస్పత్రిలో ఉన్న క్షతగాత్రుల వైద్య ఖర్చులన్నింటినీ ప్రభుత్వమే పూర్తిగా భరిస్తుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ పవన్ కల్యాణ్ కీలక ప్యాకేజీని ప్రకటించారు. ప్రమాదంలో మరణించిన రెగ్యులర్ ఉద్యోగుల కుటుంబాలకు రూ. 1.72 కోట్లు, కాంట్రాక్ట్ కార్మికుల కుటుంబాలకు రూ. 45.75 లక్షల పరిహారంతో పాటు, మృతుల కుటుంబాలకు అదనంగా రూ. 25 లక్షల సహాయం అందజేస్తామన్నారు. అంతేకాకుండా, స్టీల్ ఎ÷-లాంట్ ఉద్యోగులు, కార్మికులు ఎవరూ నివాసాల గురించి ఆందోళన చెందాల్సిన పనిలేదని, ప్రతి కార్మికుడు తమ రిటైర్మెంట్ వరకు





2లో..

## దేశ ద్రోహులకు స్థానం లేదు

భారత్ ధర్మసత్రం కాదు

లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్

## ధాన్యం కొనుగోళ్లపై
# కేంద్రం తిరకాసు

### మరోమారు కేంద్రానికి లేఖ రాస్తా

8 లక్షల మేట్రిక్ టన్నుల మొక్క జొన్న కొనుగోలు

హమాలీల కొరత కూడా సేకరణలో అడ్డంకి

ధాన్యం సేకరణలో ప్రతిపక్షాల విమర్శలు అర్థరహితం

కేంద్రమంత్రి కిషన్ రెడ్డి బాధ్యతారహి విమర్శలు

మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయన్న ఎన్‌డీఎస్‌ఏ

మీడియా సమావేంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయని ఎన్‌డీఎస్‌ఏ స్పష్టం చేసిందన్నారు. దేశంలోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెంగాణలో ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అయ్యిందని.. యాసంగిలో రికార్డ్ స్థాయిలో ధాన్యం కొన్నామని చెప్పారు.




2లో..

## దామచర్ల వద్ద ఘోర ప్రమాదం

రెండు టూ వీలర్లు ఢీకొని ముగ్గురు దుర్మరణం



2లో..

## మహిళలను మభ్య పెడుతున్న సిఎం

ముందు అంగన్‌వాడీలకు జీతాలు చెల్లించండి

ఎక్స్ వేదికగా హరీష్ రావు విమర్శలు

## భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగానే అడుగులు...

స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామికవృద్ధికి ప్రాధాన్యం

పారిశ్రామికవేత్తలు రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వాములు

'ఎఫ్ టీసీసీఐ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవంలో మంత్రి శ్రీధర్ బాబు



2లో..

## ప్రాజెక్టులకు అడ్డుపడ్డానని
# నిరూపిస్తావా

నిరూపిస్తే వెంటనే రాజీనామా చేస్తా

సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి సవాల్



2లో..

## దామచర్ల వద్ద ఘోర ప్రమాదం

**రెండు టూ వీలర్లు ఢీకొని ముగ్గురు దుర్మరణం**

నల్లగొండ: నల్లగొండ జిల్లా దామరచర్ల లారీ యార్డ్ వద్ద ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు మృతిచెందారు. మృతులను వాడపల్లికి చెందిన బత్తుల ధనుంజయరావు(43), ఉప్పుతల నరసింహారావు(38), దాచేపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన డెక్క వెంకటేశ్(25)గా పోలీసులు గుర్తించారు. స్థానికంగా ఉన్న ఓ సిమెంట్ ఫ్యాక్టరీలో పని చేసేందుకు ధనుంజయరావు, నరసింహారావు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. వారిద్దరూ దామరచర్ల లారీ యార్డ్ వద్దకు రాగానే.. బైక్‌పై వేగంగా వచ్చిన వెంకటేశ్(25) అనే యువకుడు వారి వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ధనుంజయరావు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తీవ్రంగా గాయపడిన నరసింహారావు, వెంకటేశ్‌ని హుటాహుటిన మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. కాగా, వెంకటేశ్ చికిత్సపొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. మరోవైపు మెరుగైన చికిత్స కోసం నరసింహారావును నల్లగొండకు తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయాడు. ఒకే ప్రమాదంలో ముగ్గురు మృతిచెందడంతో దామరచర్ల మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## మహిళలను మభ్య పెడుతున్న సిఎం



హైదరాబాద్: అంగన్‌వాడీలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీతాలు చెల్లించడం లేదంటూ బీఆర్ఎస్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు మండిపడ్డారు. మహిళలను కోటీశ్వరులుగా చేస్తామని రేవంత్ మభ్యపెడుతున్నారని ఆగ్రహించారు. అంగన్‌వాడీలకు ముందు జీతాలు చెల్లించి మహిళలపై ముఖ్యమంత్రికి ఉన్న గౌరవాన్ని నిరూపించుకోవాలన్నారు. రెండు నెలలుగా జీతాలు అందక 62 వేల మంది అంగన్‌వాడీలు కష్టాలు పడుతున్నారని మాజీ మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా ఎమ్మెల్యే హరీశ్ రావు స్పందించారు. 'రెండు నెలలుగా జీతాలు రాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న 62 వేల మంది అంగన్‌వాడీ సోదరీమణుల కష్టాలు మీకు కనిపించడం లేదా?. నెలల తరబడి జీతాలు ఇవ్వకుండా వేధిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తప్పకుండా వారి ఉసురు తగులుతుంది. సాటి మహిళల కన్నీటి గోసను మహిళా మంత్రిగా ఉన్న సీతక్క అర్థం చేసుకోకపోవడం శోచనీయం. గత ప్రభుత్వంలో అంగన్‌వాడీల సేవలను గుర్తించిన కేసీఆర్ వారి గౌరవాన్ని పెంచారు. వారు వర్కర్లు కాదని, టీచర్లని పేర్కొంటూ హోదాను ఉన్నతీకరించారు. 2014 నాటికి అంగన్‌వాడీ టీచర్లకు కేవలం రూ.4,200, వారి సహాయకులకు రూ.2,200 వేతనం లభించేది. కానీ, బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని రూ.13,650కు, మినీ అంగన్‌వాడీ టీచర్ల జీతాన్ని రూ.7,800కు, అంగన్‌వాడీ హెల్పర్ల వేతనాన్ని రూ.7,800కు పెంచి దేశంలోనే అత్యధికంగా చెల్లించారు. అభయహస్తం పేరిట ఇచ్చిన ఎన్నికల మేనిఫెస్టోలో అంగన్‌వాడీ టీచర్ల వేతనాన్ని రూ.18వేలకు పెంచుతామని, ఈపీఎఫ్ పరిధిలోకి తీసుకువచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తామని కాంగ్రెస్ ప్రకటించింది. మాయమాటలు చెప్పి రెండున్నరేళ్లు గడుస్తున్నా ఇచ్చిన హామీకి అతీగతీ లేదు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం చూపించి,

అధికారంలోకి వచ్చాక అబద్ధాల ప్రచారం చేస్తున్నట్లు కాంగ్రెస్ వైఖరి ఉంది. సమస్యల పరిష్కారం కోసం 'ఛలో సెక్రటేరియట్' పిలుపునిచ్చిన అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం కర్కశంగా వ్యవహరించింది. అంగన్‌వాడీలపై పోలీసులను ప్రయోగించి దుర్మార్గమైన చరిత్రను కాంగ్రెస్ మూటకట్టుకుంది. ఇప్పటికైనా కళ్లు తెరవండి. మీ పాలనను అన్ని వర్గాల ప్రజలు ఛీ కొడుతున్నారన్న విషయాన్ని గుర్తించండి. పెండింగ్‌లో ఉన్న అంగన్‌వాడీ, మినీ అంగన్‌వాడీల వేతనాలను తక్షణమే చెల్లించాలని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నాం' అంటూ పోస్టు పెట్టారు.

## భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగానే అడుగులు...

హైదరాబాద్ : భావితరాల ఆకాంక్షలకు అనుగుణంగా తెలంగాణను దేశంలోని ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా తీర్చిదిద్దేలా ప్రణాళికాబద్ధంగా అడుగులు వేస్తున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. భవిష్యత్తు కోసం ఎదురు చూడకుండా, దాన్ని నిర్మించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్(ఎఫ్ టీసీసీఐ) ఆధ్వర్యంలో మంగళవారం జూబ్లీహిల్స్ లోని జేఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో నిర్వహించిన 'ఎఫ్ టీసీసీఐ ఎక్స్ లెన్స్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... ఐటీ, లైఫ్ సైన్సెస్ నుంచి మ్యానుఫ్యాక్చరింగ్, డీప్-టెక్ వరకు తెలంగాణను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన వృద్ధి కేంద్రంగా తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న చర్యలను వివరించారు. పరిశ్రమ 4.0 విప్లవంలో భాగంగా దూసుకొస్తున్న ఆటోమేషన్, డీప్-టెక్ సవాళ్లను ఎదుర్కొనేలా రాష్ట్రంలో కాంప్రహెన్సివ్ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేస్తున్నామన్నారు. అదే సమయంలో... భవిష్యత్తు తరాలకు మేలు జరిగేలా స్థిరమైన, పర్యావరణహిత పారిశ్రామిక వృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో పారిశ్రామికాభివృద్ధి అనేది కేవలం భూమి, మూలధనంపైనే కాకుండా... మేధో సంపత్తి, నాలెడ్జ్ ఎకానమీ ఆధారంగానే సాధ్యమవుతుందన్నారు. అందుకు... పరిశ్రమల అవసరాలకు, విద్యాసంస్థల శిక్షణకు మధ్య ఉన్న స్కిల్ గ్యాప్ ను పూడ్చాల్సిన అవసరముందన్నారు. ఆ దిశగానే రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణను స్కిల్ క్యాపిటల్ గా మార్చాలనే సంకల్పంతో 'యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ'కి శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులను తీసుకొచ్చి... ఇక్కడి యువతకు ఉపాధి అవకాశాలను కల్పించాలనే లక్ష్యంతోనే ముందుకెళ్తున్నామన్నారు. పారిశ్రామికాభివృద్ధిని కేవలం హైదరాబాద్ కే పరిమితం చేయకుండా... రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు

విస్తరిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలను మరింత ప్రోత్సహించేందుకు దేశంలోనే తొలిసారిగా ప్రత్యేక 'ఎంఎస్ఎంఈ పాలసీ'ని తీసుకొచ్చామన్నారు. పారిశ్రామికవేత్తలకు 2017 నుంచి చెల్లించాల్సిన పెండింగ్ సబ్సిడీలను దశలవారీగా చెల్లిస్తున్నామన్నారు. అన్ని వర్గాల అభిప్రాయాలను పరిగణలోనికి తీసుకునే కనీస వేతనాలను నిర్ణయించామన్నారు. పారిశ్రామికవేత్తలను మేం కేవలం పెట్టుబడిదారులుగా మాత్రమే చూడటం లేదని... రాష్ట్ర ప్రగతిలో కీలక భాగస్వాములుగా భావిస్తున్నామన్నారు. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి పారిశ్రామికవేత్తలిచ్చే సలహాలు, సూచనలను స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. సరికొత్త ఆవిష్కరణలతో ముందుకొచ్చే పారిశ్రామికవేత్తలు, ఆవిష్కర్తలకు అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. కార్యక్రమంలో ఎఫ్ టీసీసీఐ ప్రతినిధులు రవి కుమార్, కేకే మహేశ్వరీ, శ్రీనివాస్ గరిమెల్లా, భాస్కర్ రెడ్డి, అనిల్ అగర్వాల్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై కేంద్రం తిరకాసు



హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలోని వడ్లకు ఇతర రాష్ట్రాల్లో డిమాండ్ లేదని పౌరసరఫరాలు, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. అందుకే ఈ వడ్లను కేంద్రం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదన్నారు. మంగళవారం హైదరాబాద్ సచివాలయంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విలేకర్లతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. రాష్ట్రంలో పండించిన 75 లక్షల మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయాలని మరోసారి కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషికి లేఖ రాస్తానని ఆయన స్పష్టం చేశారు.

ఇంకా రెండు లక్షల మెట్రిక్ టన్నుల ప్రోక్యూర్‌మెంట్ వచ్చే అవకాశం ఉందన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో ఇంకా పంట సాగవుతుందని చెప్పారు. ప్రతిపక్షాలు చెప్పేవన్నీ ఆబద్ధాలేనని పేర్కొన్నారు. పౌర సరఫరాల శాఖ కార్యాలయం నుంచి నేరుగా ఆన్‌లైన్‌లో రైతులు, మహిళా సంఘాల అకౌంట్‌లో నగదు వేస్తున్నామని చెప్పారు. మహిళ సంఘాలకు కేంద్ర ప్రభుత్వం నిధుల నుంచి రూ.170 కోట్లు చెల్లించామని వివరించారు.

8 లక్షల మేట్రిక్ టన్నుల మొక్క జొన్న కూడా కొనుగోలు చేశామని తెలిపారు. క్వింటాకు రూ.1000 నష్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించిందన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా ఇంత బాధ్యతగా కొనుగోలు చేయలేదని చెప్పారు. భవిషత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలని దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని వివరించారు. రాష్ట్రంలో హమాలీల సమస్య అధికంగా ఉందన్నారు.

తెలంగాణలో ప్రస్తుతం ఉన్న స్టోరేజ్ సరిపోవడం లేదన్నారు. బుధవారం మేడిగడ్డలో మూడు బ్యారేజీల టెస్టింగ్ పక్రియపై సమీక్ష చేస్తామని చెప్పారు. ఈ మూడు బ్యారేజిల్లో నీళ్లు నింపొద్దని ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఎన్‌డీఎస్ఏ చెప్పిందని గుర్తు చేశారు. మేడిగడ్డలో నీళ్లు నింపితే కొట్టకుపోతాయని ఎన్‌డీఎస్ఏ స్పష్టం చేసిందన్నారు. దేశంలోనే రికార్డ్ స్థాయిలో తెలంగాణలో ధాన్యం కొనుగోళ్లు చేశామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా తెంగాణలో ఎక్కువ ధాన్యం ఉత్పత్తి అయ్యిందని.. యాసంగిలో రికార్డ్ స్థాయిలో ధాన్యం కొన్నామని చెప్పారు. రబీ, ఖరీఫ్ సీజన్ కలిపి 147 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించామని.. ఇన్ని టన్నుల ధాన్యం సేకరణ దేశంలోనే రికార్డ్ అని తెలిపారు. వడ్ల కొనుగోళ్లకు సంబంధించి రూ.35,077 కోట్లు రైతుల ఖాతాలో వేశామన్నారు. 8,575 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని.. రైతులకు ఇబ్బంది లేకుండా స్థానికంగా ధాన్యం కొనుగోలు చేశామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 52 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ టార్గెట్ పెట్టిందని.. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 75 లక్షల మెట్రిక్ టన్నులు సేకరించిందని తెలిపారు. తెలంగాణ పొరుగు రాష్ట్రం ఏపీలో 25 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు మాత్రమే జరిగిందని పేర్కొన్నారు. దేశంలో ఉత్పత్తి అయ్యే వరిలో 61 శాతం తెలంగాణలోనే అవుతుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు ద్వారా మహిళా సంఘాలు, పీఏసీలను బలపరుస్తున్నామన్నారు. మహిళా సంఘాల ద్వారా 53 లక్షల మెట్రిక్ టన్నులు

ధాన్యం కొనుగోలు చేయించామని.. రూ.171 కోట్లు మహిళా సంఘాలకు ఇచ్చామన్నారు. పీఏసీల ద్వారా 90 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేశామని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ ధాన్యం కొనుగోలుపై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని దుష్ప్రచారం చేస్తున్నాయని ఫైర్ అయ్యారు. ధాన్యం కొనుగోళ్లపై ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని బద్నాం చేస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తీరుపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కిషన్‌రెడ్డి బాధ్యతారహితంగా మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. దేశంలో ఏ బీజేపీ పాలిత రాష్ట్రంలోనూ.. తెలంగాణలో సేకరించినంతా ధాన్యం సేకరించలేదని తెలిపారు. అలాంటి బీజేపీ నేతలు ఇక్కడ యాత్రలు చేయడం విడ్డూరంగా ఉందని విమర్శించారు. ప్రతిపక్షాలు చెప్పేవి అన్ని అబద్దాలేనని మండిపడ్డారు. ధాన్యం విషయంపై కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషిని పదిసార్లు కలిశామని తెలిపారు. మొత్తం ధాన్యం కొనుగోలు చేయాలని కోరామని.. కానీ కేంద్రం ఎందుకు కొనుగోలు చేయట్లేదని ప్రశ్నించారు. రైతులపై బీజేపీ వైఖరి స్పష్టం అవుతోందని పేర్కొన్నారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా బాధ్యతగా ధాన్యం కొనుగోలు చేయలేదని మంత్రి ఉత్తమ్ చెప్పుకొచ్చారు. భవిషత్తులో పాడి ప్రోక్యూర్‌మెంట్‌లో ఏ విధంగా పోవాలనే అంశంపై.. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రత్యేక బృందాలు పర్యటిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో హమాలీల సమస్య ఎక్కువగా ఉందని ప్రస్తావించారు. మోస్ట్ అడ్వాన్స్ మోడరైజేషన్ సిస్టం తేవాలని తాము నిర్ణయం తీసుకున్నామని చెప్పారు.

## ప్రాజెక్టులకు అడ్డుపడ్డానని నిరూపిస్తావా



న్యూఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులను తాను అడ్డుకుంటున్నానని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం సాధించినా తెలంగాణ ప్రజల బతుకులు మాత్రం మారలేదంటూ కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి సోకులు చేస్తున్నారంటూ గత బీఆర్ఎస్, ప్రస్తుత రేవంత్ సర్కార్ తీరును ఆయన ఎండగట్టారు. హైదరాబాద్‌లో భూములు మిగిలే పరిస్థితి లేదన్నారు. మంత్రులతోపాటు అందరూ భూ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని చెప్పారు. ఉద్యోగులకు వేతనాలు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు తాను భయపడే వ్యక్తిని కానన్నారు. సీఎం రేవంత్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీఎం స్థాయిని మరిచి మాట్లాడుతున్నారంటూ రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డిలాగా తాను మాటకారిని కాను.. కానీ మాటపై నిలబడే వ్యక్తిని అని కిషన్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. పదవులు, అధికారం కోసం మాటలు మార్చే వ్యక్తిని తాను కానని స్పష్టం చేశారు. చిల్లర రాజకీయాలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని అధికార పార్టీ నేతలకు కిషన్‌రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. మీరిచ్చిన ఏ గ్యారంటీ అయినా అమలు చేశారా? అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వ్యంగ్యంగా అన్నారు. దోచుకోవడం, దాచుకోవడం, ప్రజలను వంచించడంలో.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలను సీఎం రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను గమనించాలంటూ తెలంగాణ సమాజానికి ఈ సందర్భంగా సూచించారు. సీఎం రేవంత్‌కు తాము గులాంలు కామన్నారు.

## దేశ ద్రోహులకు స్థానం లేదు

లక్నో: దేశ సంస్కృతి, సంప్రదాయాల పట్ల విశ్వాసం లేని వారికి భారతదేశం ఎంతమాత్రం ధర్మశాల కాదని ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ అన్నారు. లవ్ జిహాద్, ల్యాండ్ జిహాద్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. లఖ్‌నవూలో మంగళవారంనాడు జరిగిన శ్రీరామకథా మహోత్సవం ముగింపు వేడుకలో ఆయన మాట్లాడుతూ, శ్రీరాముని ఆదర్శాలు యావద్దేశాన్ని ఏకం చేస్తున్నాయని చెప్పారు. 'భారతదేశం ఎంతమాత్రం ధర్మశాల కాదు. దేశ సంస్కృతి, వారసత్వం, విలువలను గౌరవించే వాళ్లు మాత్రమే ఇక్కడ గౌరవప్రదంగా జీవించవచ్చు. భారతదేశ స్ఫూర్తి, సంప్రదాయాలను అంగీకరించని వాళ్లకి ఇక్కడ స్థానం లేదు' అని యోగి ఆదిత్యనాథ్ అన్నారు. రామాయణ కాలానికి, నవీన భారతానికి మధ్య సారూప్యాన్ని వివరిస్తూ, దుష్టశక్తులు అధికారంలో ఉన్నప్పుడల్లా రాక్షసరాజు రావణాసురిడి కాలంలో ఏవిధంగా దుష్టశిక్షణ జరిగిందో అదే పునరావృత మవుతుందని అన్నారు. ÷శిశంలోని జనాభా మార్పు కోసం జరుగుతున్న కుట్రలో భాగమే 'లవ్ జిహాద్' అని యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. రామాయణ కాలంలో కూడా ఖాళీగా ఉన్న భూములను మారీచుడు, ఖరదూషణాది రాక్షసులు దురాక్రమణ చేసేవారని, ల్యాండ్ జిహాద్‌కు పాల్పడేవారని అన్నారు. ప్రతి యుగంలోనే దుష్టశక్తులు ఉంటాయని, అయితే సత్యం, మతం పరిరక్షణకు శ్రీరాముడు ఏవిధంగా పాటుపడ్డారో అందరూ తెలుసుకుని కర్తవ్యబద్ధులుకావాలని, అంతా ఐక్యంగా నిలవాలని అన్నారు.

## స్టీల్ ప్లాంట్ మృతుల కుటుంబాలకు 25 లక్షల పరిహారం



విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాద మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున రూ.25 లక్షల పరిహారం అందజేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ప్రకటించారు. గాయపడినవారికి రూ.10 లక్షల చొప్పున పరిహారం ఇస్తామని తెలిపారు. మంగళవారం విశాఖపట్నంలో మంత్రి లోకేశ్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. స్టీల్ ప్లాంట్‌లో నిన్న జరిగిన ఘటన చాలా బాధాకరమని అన్నారు. 4.15 నిమిషాలకు ఈ ప్రమాదం జరిగిందని తెలియగానే కేంద్రమంత్రులు కుమారస్వామి, శ్రీనివాస వర్మ, రాష్ట్ర మంత్రులు ఇక్కడికి వచ్చారని తెలిపారు. ఈ ఘటనలో 9 మంది చనిపోయారని... 6 మంది గాయపడ్డారని చెప్పారు. తాము పరిహారం ఇవ్వడానికి ఇక్కడకు రాలేదని... శాశ్వతంగా బాధితులకు అండగా ఉంటామని లోకేశ్ భరోసా కల్పించారు. బాధిత కుటుంబాలతో సమావేశం ఏర్పాటు చేస్తామని అన్నారు. కార్మికులకు పూర్తిగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. తమకు ఉన్న చిత్తశుద్ధితో విశాఖ స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకున్నామని లోకేశ్ స్పష్టం చేశారు. తమకు వాట్సాప్ గ్రూప్ ఒకటి ఉందని.. రాష్ట్రంలో ఎక్కడ ఏ ఘటన జరిగినా తాము తక్షణమే అక్కడకు వెళ్తామని.. అందులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా ఉన్నారని ప్రస్తావించారు. ఉక్కు కార్మికులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మాటిచ్చారు. 'విశాఖ ఉక్కు - ఆంధ్రుల హక్కు'తో స్టీల్ ఎ÷-లాంట్‌ని సాధించుకున్నామని వ్యాఖ్యానించారు. 32 మంది ప్రాణ త్యాగాలతో స్టీల్ ప్లాంట్ ఏర్పడిందని ప్రస్తావించారు. ఈ ఘటనపై కార్మిక సంఘాల నేతలు కావాలని అపోహలు సృష్టించొద్దని అన్నారు. 24 గంటలు గడవక ముందే ఇలా మాట్లాడటం భావ్యం కాదని చెప్పారు. విశాఖ ఉక్కును కాపాడాలని కార్మికులు తమను కోరుతున్నారని అన్నారు. విశాఖ ఉక్కుకు పూర్వవైభవం తీసుకువస్తామని చెప్పుకొచ్చారు. ఉత్తరాంధ్రలో పెద్దఎత్తున కంపెనీలు వస్తున్నాయని వివరించారు. మాజీ ప్రధానమంత్రి

అటల్ బిహారీ వాజ్‌పేయీ హయాంలో విశాఖ స్టీల్‌కు సంక్షోభం వస్తే.. ఆనాడు మనం కాపాడుకున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి లోకేశ్ చురకలు అంటించారు. 'ఇంత భారీ ప్రమాదం జరిగితే ఇక్కడకు ప్రతిపక్ష టీమ్ లెవెన్ నుంచి కెప్టెన్ వచ్చారా..?. టీం లెవెన్ కెప్టెన్‌కు సమాధానం చెప్పాల్సిన అవసరం మాకు లేదు. మాకు 124 స్థానాలు ఇచ్చిన ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత మాకు ఉంది.


## డిజిలైటేజషన్, ఎఐలదే కీలక భూమిక



నెల్లూరు: ప్రస్తుత కాలంలో డిజిటల్ పరివర్తన, కృత్రిమ మేధస్సు ప్రాధాన్యం రోజురోజుకూ పెరుగుతోందని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. ఉన్నత విద్యాసంస్థలు సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వీకరించి విద్యార్థులను భవిష్యత్తు సవాళ్లకు సిద్ధం చేయాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కూడా నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలంటే డిజిటల్ విద్యను విస్తృతంగా వినియోగించాలని తెలిపారు. మంగళవారం నెల్లూరు జిల్లాలోని విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో జరిగిన స్నాతకోత్సవ సభకు గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. విశ్వవిద్యాలయం గత పదిహేడేళ్లుగా నాణ్యమైన విద్య, పరిశోధన, సామాజిక సేవల ద్వారా విశేష ప్రగతి సాధించిందని గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయం ఇటీవల నాక్ నుంచి 3.23 సీజీపీఏతో 'ం' గ్రేడ్ సాధించడం గర్వకారణమని ప్రశంసించారు. ఈ విజయంతో జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థానాలను సాధించే సామర్థ్యం విశ్వవిద్యాలయానికి ఉందని తెలిపారు. ప్రధానమంత్రి ఉచ్చతర్ శిక్షా అభియాన్ కింద రూ.20 కోట్ల నిధులు మంజూరయ్యాయని ప్రస్తావించారు. డీప్ ఓషన్ మిషన్ కార్యక్రమం కింద మెరైన్ బయాలజీ విభాగానికి రూ.4.12 కోట్ల గ్రాంట్ లభించడం విశ్వవిద్యాలయ అభివృద్ధికి కొత్త అవకాశాలను కల్పించిందని వివరించారు. ఈ నిధుల ద్వారా పరిశోధన, మౌలిక సదుపాయాల అభివృద్ధి, డిజిటల్ విద్య, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి మరింత ఊతమిస్తోందని గవర్నర్ అబ్దుల్ నజీర్ వ్యాఖ్యానించారు. విశ్వవిద్యాలయం చేపడుతున్న జాతీయ సేవా పథకం కార్యక్రమాలు, గ్రామీణాభివృద్ధి, కమ్యూనిటీ డెవలప్‌మెంట్, కాలేజ్- టు - విలేజ్, ల్యాబ్ - టు - ల్యాండ్ వంటి కార్యక్రమాలను అభినందిస్తున్నానని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సామాజిక బాధ్యతను పెంపొందించడంలో ఇవి కీలక పాత్ర పోషిస్తున్నాయని వివరించారు. విద్యార్థులు తమ వృత్తి జీవితంలో కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాస నైపుణ్యాలు, నాయకత్వ లక్షణాలను నిరంతరం పెంపొందించుకోవాలని సూచించారు. కరుణ, నిజాయితీ, వినయం, పరస్పర గౌరవం వంటి విలువలను

జీవితాంతం పాటించాలని సూచించారు. ఏపీజే అబ్దుల్ కలాం సందేశాన్ని గుర్తుచేస్తూ ప్రపంచానికి మీ అత్యుత్తమ కృషిని అందించాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. అప్పుడు ప్రపంచం కూడా మీకు అత్యుత్తమ అవకాశాలు, గుర్తింపు, విజయాలను తిరిగి అందిస్తోందని తెలిపారు. యువత పెద్ద కలలు కనాలని, పట్టుదలతో కృషి చేస్తే ఏ లక్ష్యమైనా సాధించగలరని చెప్పుకొచ్చారు. విద్యే సమాజ మార్పునకు అత్యంత శక్తివంతమైన ఆయుధమని ఉద్ఘాటించారు. విద్యా రంగం, పరిశ్రమల మధ్య సహకారాన్ని పెంపొందించే వర్క్‌షాప్‌లు, సెమినార్లు, సదస్సులు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. తమ జ్ఞానం, నైపుణ్యాలను సమాజ శ్రేయస్సు కోసం వినియోగించి దేశ అభివృద్ధికి తోడ్పడాలని గవర్నర్ అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు.

# సింగరేణిని కాపాడాల్సింది ప్రభుత్వమే




హైదరాబాద్: సింగరేణి సంస్థ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ మండిపడ్డారు. సింగరేణి సంస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కానీ ఆ సంస్థను ప్రభుత్వమే దోచుకుంటుందని విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. జూన్ 5వ తేదీన 26 లక్షల 28 వేల మెట్రిక్ టన్నులు బొగ్గు ఉందని సింగరేణి అధికారులు వెల్లడించారని ఆయన వివరించారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11.00 గంటలకు ఆ బొగ్గు నిల్వలను చూపించాలని మంత్రి శ్రీధర్ బాబును.. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. 3 లక్షలకు పైగా బొగ్గు నిల్వ ఉందన్నారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాను, మంత్రి శ్రీధర్ బాబు.. ఇద్దరమే అక్కడికి వెళ్తామన్నారు. బొగ్గు నిల్వ లేకపోతే తప్పు చేశామని ప్రభుత్వం ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా సింగరేణి విషయంలో జోక్యం చేసుకోలేదని గుర్తు చేశారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సింగరేణిలో ఆయన వేలు పెట్టారని స్పష్టం చేశారు. రెండు, మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వలేని పరిస్థితి సింగరేణిలో నెలకొందన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు మాట్లాడలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణిలో 26 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గుపై సీబీసీఐడీతో విచారణ జరిపేలా ఆదేశించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. రూ.4 వేల కోట్ల ఓవర్ డ్రాఫ్ట్ ఎందుకు తీసుకున్నారో చెప్పాలని ప్రభుత్వాన్ని ఆయన ప్రశ్నించారు. దీనిపై కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డితోపాటు బండి సంజయ్ కూడా బాధ్యత వహించాల్సి ఉందన్నారు. గతంలో సింగరేణిలో 20 వేల ఉద్యోగాలు ఉండే.. కేసీఆర్ ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత కారుణ్య నియామకాలు కింద 16 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చారని వివరించారు. దీంతో ఆ సంస్థలోని 36 వేల మంది ఉద్యోగులు నష్టపోయే పరిస్థితి ఉందన్నారు. బొగ్గు లేకుండా ఎందుకు ఆదాయపు పన్ను కట్టారో చెప్పాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.

# హనుమాన్ జంక్షన్‌లో నాగయ్య డైరీ పామ్‌ను సందర్శించిన కృష్ణామిల్క్ యూనియన్ విజయా డైరీ చైర్మన్ చలసాని

చైతన్యం : జూన్ 09 : హనుమాన్ జంక్షన్

పాడిరైతు సంక్షేమం మన మతం-అలుపెరగని సేవ- మన అభిమతం అనే కార్యక్రమంలో భాగంగా, మంగళవారం హనుమాన్ జంక్షన్ క్లస్టర్ పరిధిలోని ఆర్ ఎస్ .పురం, బొమ్ములూరు లోని సొసైటీ లను విజయా డైరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు సందర్శించారు. పాడి రైతుల తో సమావేశమైన అనంతరం వెటర్నరీ క్యాంప్ ను పరిశీలించారు. తదనంతరం బాపులపాడు లో వీరమాచినేని నాగయ్య డైరీ ఫామ్ ను సందర్శించి జివిస్ టి కిట్టుల ద్వారా పశువుకు చూడి నిర్ధారణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రొక్యూర్మెంట్ జి ఎం పారి హాజర్వెల్, వెటర్నరీ ఇంచార్జ్ ప్రసాద్ లింగం, క్లస్టర్ మేనేజర్ మాగంటి హరిబాబు, సంఘ అధ్యక్షులు ఎనికేపల్లి వెంకట నారాయణ, కత్తుల జయరాజు, వెటర్నరీ సిబ్బంది, సంఘ పాలకవర్గ సభ్యులు, సూపర్‌వైజర్‌లు మరియు పాడి రైతులు పాల్గొన్నారు.






## దామచర్ల వద్ద ఘోర ప్రమాదం

### రెండు టూ వీలర్లు ఢీకొని ముగ్గురు దుర్మరణం

**నల్లగొండ, జూన్ 9 :** నల్లగొండ జిల్లా దామరచర్ల లారీ యార్డ్ వద్ద ఘోర రోడ్డుప్రమాదం జరిగింది. రెండు ద్విచక్రవాహనాలు ఎదురెదురుగా ఢీకొని ముగ్గురు మృతిచెందారు. మృతులను వాడపల్లికి చెందిన బత్తుల ధనుంజయరావు(43), ఉప్పుతల నరసింహారావు(38), దాచేపల్లి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన డెక్క వెంకటేశ్(25)గా పోలీసులు గుర్తించారు. స్థానికంగా ఉన్న ఓ సిమెంట్ ఫ్యాక్టరీలో పని చేసేందుకు ధనుంజయరావు, నరసింహారావు ద్విచక్రవాహనంపై బయలుదేరారు. వారిద్దరూ దామరచర్ల లారీ యార్డ్ వద్దకు రాగానే.. బైక్‌పై వేగంగా వచ్చిన వెంకటేశ్(25) అనే యువకుడు వారి వాహనాన్ని బలంగా ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో ధనుంజయరావు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. తీవ్రంగా గాయపడిన నరసింహారావు, వెంకటేశ్‌ని హుటాహుటిన మిర్యాలగూడ ఆస్పత్రికి తరలించారు. కాగా, వెంకటేశ్ చికిత్సపొందుతూ పరిస్థితి విషమించడంతో మృతిచెందాడు. మరోవైపు మెరుగైన చికిత్స కోసం నరసింహారావును నల్లగొండకు తరలిస్తుండగా మార్గమధ్యంలో ప్రాణాలు కోల్పోయాడు. ఒకే ప్రమాదంలో ముగ్గురు మృతిచెందడంతో దామరచర్ల మండలంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు స్థానిక ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి తెలిపారు.

## తెలంగాణ ఆత్మగౌరవ గీతానికి చిరస్మరణీయ నివాళి

### ఘట్కేసర్‌లో 'అందెశ్రీ స్మృతి వనం' ఏర్పాటు

### స్మృతి వనం పనులను పరిశీలించిన మంత్రి అడ్లూరి

**హైదరాబాద్, జూన్ 9 :** తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తన కలంతో ప్రజల్లో రగిలించిన మహాకవి, ప్రజా గాయకుడు, రాష్ట్ర గేయ రచయిత అందెశ్రీ స్మృతిని చిరస్థాయిగా నిలిపేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఘట్కేసర్ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్ పక్కన ఏర్పాటు చేయనున్న 'అందెశ్రీ స్మృతి వనం' స్థలాన్ని సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమ చరిత్రలో అందెశ్రీది ప్రత్యేక స్థానం అని పేర్కొన్నారు. తన గీతాలు, రచనల ద్వారా తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి ఆదేశాల మేరకు అందెశ్రీ సేవలకు గుర్తింపుగా ఈ స్మృతి వనాన్ని అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఘట్కేసర్‌లో ప్రభుత్వం ఎకరం 22 గుంటల భూమిని ఇందుకోసం కేటాయించిందని మంత్రి వెల్లడించారు. ఇది కేవలం ఒక ఉద్యానవనం మాత్రమే కాకుండా, తెలంగాణ సాహిత్య, సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకగా నిలిచే స్మారక క్షేత్రంగా రూపుదిద్దుకోనుందని చెప్పారు. అందెశ్రీ జీవిత విశేషాలు, ఉద్యమంలో ఆయన పాత్ర, సాహిత్య సేవలను భావితరాలకు చేరవేసే విధంగా స్మృతి వనాన్ని అభివృద్ధి చేస్తామని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ చరిత్రను, ఉద్యమ స్ఫూర్తిని యువతకు పరిచయం చేసే జ్ఞాపక చిహ్నంగా ఈ ప్రాంగణం నిలవాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడం తన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ... స్మృతి వనం అభివృద్ధి కోసం ఆర్ అం డ్ బి శాఖ ఆధ్వర్యంలో సుమారు రూ.4 కోట్ల అంచనా వ్యయంతో ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. త్వరలో నే టెండర్ల పక్రియ ప్రారంభించి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు. అభివృద్ధి పనులు పూర్తయిన అనంతరం స్మృతి వనాన్ని నిర్వహణ కోసం హెచ్ఎండీఏకు అప్పగించ నున్నట్లు చెప్పారు. స్మృతి వనంలో అందెశ్రీ విగ్రహం, ఆయన జీవిత చరిత్రను ప్రతిబింబించే శిలాఫలకాలు, తెలంగాణ ఉద్యమ గీతాల ప్రదర్శన గ్యాలరీ, సాహిత్య వేదిక, పచ్చదనంతో కూడిన ప్రత్యేక ఉద్యానవనం, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేసే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు అధికారులు తెలిపారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని గీతంగా మలిచిన మహాకవి అందెశ్రీకి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఈ గౌరవం, తెలంగాణ సాంస్కృతిక చరిత్రలో ఒక మైలురాయిగా నిలవనుంది.

## గత ప్రభుత్వ పాలనలో అభివృద్ధి శూన్యం

- పేదల ఆశలు నెరవేరుస్తున్న ప్రజా ప్రభుత్వం
- అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి పొంగులేటి

**భద్రాద్రి కొత్తగూడెం, జూన్ 9 :** గత ప్రభుత్వం పదేళ్ల పాలనలో ప్రజలకు చేసిందేమీ లేదని, ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదవాడి ఆశలను నెరవేర్చే దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ధ్వజమెత్తారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేటలో పలు అభివృద్ధి పనులను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతును రాజును చేయాలనే లక్ష్యంతో ఇప్పటికే 25 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేశామని, రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్ , డైట్ ఛార్జీల పెంపు వంటి నిర్ణయాలతో ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. పేదవాడి ఆత్మగౌరవం కోసం రాష్ట్రవ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేశామని, అందులో కేవలం అశ్వారావుపేట నియోజకవర్గానికే నాలుగు వేల ఇళ్లు కేటాయించినట్లు మంత్రి వెల్లడించారు. చివరి పేదవాడి వరకూ లబ్ధి చేకూరుస్తామని చెప్తూ, భూమి లేని పేద ఆడబిడ్డల కోసం ఐదెకరాల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఏర్పాటు చేస్తున్నామని వివరించారు. నాడు కేవలం పింక్ కలర్ పార్టీ వారికి మాత్రమే అందిన లబ్ధి, నేడు ప్రతి పేదవాడికి చేరుతోందని విమర్శించారు. విద్యా వ్యవస్థలో మార్పుల



గురించి ప్రస్తావిస్తూ అశ్వారావుపేటలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్‌ను ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడ కులమతాలకు, పేద ధనిక తారతమ్యం లేకుండా సుమారు 2300 మంది విద్యార్థులు చదువుకుంటారని చెప్పారు. దీనితో పాటు త్వరలోనే ఇక్కడ అడ్వాన్స్‌డ్ టెక్నికల్ సెంటర్‌ను కూడా తీసుకురానున్నట్లు ప్రకటించారు. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అశ్వారావుపేటకు వంద పడకల ఆసుపత్రిని, నర్సింగ్ కాలేజీని మంజూరు చేసినట్లు మంత్రి గుర్తుచేశారు. స్థానికంగా కొమురం భీమ్ అర్బన్ పార్క్ ప్రారంభం, పూసుకుంట కొండ రెడ్ల కోసం నిర్మించిన ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభోత్సవం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఇది ముమ్మాటికీ పేదవాడి ప్రభుత్వమని, భవిష్యత్తులో ప్రజలందరి ఆకాంక్షలను నెరవేరుస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు , పెద్ద ఎత్తున స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యోగుల జీతాల చెల్లింపులో జాప్యం

### అధికారుల తీరుపై మండిపడ్డ సిఎం

**హైదరాబాద్, జూన్ 9 :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపులో జాప్యంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. జీతాల ఆలస్యానికి బాధ్యులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని వార్నింగ్ ఇచ్చారు. సీఎం ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల జీతాల చెల్లింపుపై ఆర్థిక శాఖ కీలక సర్క్యులర్ జారీ చేసింది. రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్, హానరేరియం ఉద్యోగులందరికీ 1వ తేదీన వేతనాలు వేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఆలస్యమైతే హెడ్ ఆఫ్ డిపార్ట్‌మెంట్, డీడీఓలదే బాధ్యతని తెలిపారు. ప్రతి నెల 25వ తేదీలోపు జీతాల బిల్లులు ట్రెజరీకి సమర్పించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ నెలాఖరులోపు బిల్లుల స్క్రూటినీ, ఆడిట్, అథరైజేషన్ పూర్తి చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి హుకుం జారీ చేశారు. బ్జడెట్ కొరత లేదా సాంకేతిక సమస్యలు ఉంటే ముందుగాన్ే ÷నాన్స్ శాఖకు తెలియజేయాలని సూచించారు. జీతాల చెల్లింపులో పరిపాలనా నిర్లక్ష్యాన్ని తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. అన్నిశాఖలు, కార్పొరేషన్లు, విశ్వవిద్యాలయాలు, సొసైటీలు ఉత్తర్వులు ఖచ్చితంగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ప్రతి ఉద్యోగికి ప్రతి నెల 1వ తేదీన జీతం చేరేలా ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. ఈ మేరకు శాఖ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్‌కు సమన్వయ బాధ్యతలను సీఎం రేవంత్‌రెడ్డి అప్పగించారు.

## ఓజి గంజాయి స్మగ్లింగ్ ముఠా బట్టబయలు

### జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళ అరెస్ట్

**హైదరాబాద్, జూన్ 9 :** హైదరాబాద్‌లో అంతర్జాతీయ మాదకద్రవ్యాల అక్రమ రవాణా నెట్‌వర్క్‌ను ఈగల్ ఫోర్స్ తెలంగాణ, కస్టమ్స్ విభాగం, నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో (ఎన్‌సీబీ) సంయుక్తంగా ఛేదించాయి. బ్యాంకాక్- ఇండియా మార్గంలో సాగుతున్న ఓజి గంజాయి స్మగ్లింగ్ ముఠాను బట్టబయలు చేసి కీలక నిందితులను గుర్తించారు. ఈ కేసులో హైదరాబాద్‌కు చెందిన జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళను శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో అధికారులు అరెస్ట్ చేశారు. ఆమె వద్ద నుంచి 2.15 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్న సమయంలో కస్టమ్స్ అధికారులు తనిఖీలు నిర్వహించగా ఈ డ్రగ్స్ బయటపడ్డాయి. కేరళకు చెందిన చల్లిల్ పుత్తన్‌పురయిల్ నష్పీద్ అలియాస్ అలెక్స్ ఈ ముఠాకు ప్రధాన సూత్రధారిగా ఉన్నట్లు పోలీసులు దర్యాప్తులో గుర్తించారు. మహిళా జూనియర్ ఆర్టిస్టులను లక్ష్యంగా చేసుకుని ఒక్కో ట్రిప్‌నకు రూ.20 వేల వరకు పారితోషికం ఇస్తామని ఆశ చూపించి వారిని డ్రగ్స్ రవాణాకు వినియోగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల విచారణలో మరికొన్ని సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. 2026 మార్చిలో సూరి కళ మొదటిసారి బ్యాంకాక్‌కు వెళ్లి అక్కడి నుంచి గంజాయిని తీసుకువచ్చి చెన్నైలో ముఠా సభ్యులకు అప్పగించినట్లు తేలింది. అనంతరం ఏప్రిల్ 2026లో మరోసారి బ్యాంకాక్ వెళ్లి మాదకద్రవ్యాలను భారత్‌కు తీసుకువచ్చి హైదరాబాద్‌లో అందజేసినట్లు గుర్తించారు. జూన్ 2026లో మూడోసారి అదే తరహా ప్రయత్నం చేస్తుండగా శంషాబాద్ విమానాశ్రయంలో కస్టమ్స్ అధికారులు.. జూనియర్ ఆర్టిస్ట్ దొడ్డి సూరి కళను పట్టుకున్నారు. దీంతో అంతర్జాతీయ స్మగ్లింగ్ నెట్‌వర్క్ కార్యకలాపాలు వెలుగులోకి వచ్చాయి. ఈ ముఠాలో రాజు బిస్వాస్ అనే వ్యక్తి కూడా కీలక పాత్ర పోషించినట్లు దర్యాప్తులో తేలింది. అలాగే గంగా భవాని, గౌరి అనే మరో ఇద్దరు మహిళలను కూడా బ్యాంకాక్‌కు పంపించి గంజాయి రవాణా చేయించినట్లు అధికారులు గుర్తించారు. మహిళా ఆర్టిస్టులను ఎరగా వేసుకుని అంతర్జాతీయ డ్రగ్స్ స్మగ్లింగ్ నిర్వహిస్తున్న ఈ ముఠాపై అధికారులు మరింత సమగ్ర దర్యాప్తు చేస్తున్నారు. ఈ నెట్‌వర్క్‌కు సంబంధించిన మరికొంతమంది సభ్యులు, ఆర్థిక లావాదేవీలు, విదేశీ సంబంధాలపై విచారణ కొనసాగుతోంది. 2.15 కిలోల క్షుఉ గంజాయి స్వాధీనం కావడంతో పాటు అంతర్జాతీయ డ్రగ్స్ రాకెట్‌కు సంబంధించిన కీలక ఆధారాలు కూడా లభించినట్లు అధికారులు తెలిపారు.

## సింగరేణిని కాపాడాల్సింది ప్రభుత్వమే

### బొగ్గు నిల్వలను మంత్రి శ్రీధర్ బాబు చూపించాలి

### బిఆర్ఎస్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్



**హైదరాబాద్, జూన్ 9 :** సింగరేణి సంస్థ విషయంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ మండిపడ్డారు. సింగరేణి సంస్థను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని ఆయన స్పష్టం చేశారు. కానీ ఆ సంస్థను ప్రభుత్వమే దోచుకుంటుందని విమర్శించారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో ఎమ్మెల్యే గంగుల కమలాకర్ మాట్లాడుతూ.. జూన్ 5వ తేదీన 26 లక్షల 28 వేల మెట్రిక్ టన్నులు బొగ్గు ఉందని సింగరేణి అధికారులు వెల్లడించారని ఆయన వివరించారు. సింగరేణిలో బొగ్గు నిల్వలు ఉన్నాయని మంత్రి శ్రీధర్ బాబు చెబుతున్నారని పేర్కొన్నారు. బుధవారం ఉదయం 11.00 గంటలకు ఆ బొగ్గు నిల్వలను చూపించాలని మంత్రి శ్రీధర్ బాబును.. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. 3 లక్షలకు పైగా బొగ్గు నిల్వ ఉందన్నారని ఆయన గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో తాను, మంత్రి శ్రీధర్ బాబు.. ఇద్దరమే అక్కడికి వెళ్తామన్నారు. బొగ్గు నిల్వ లేకపోతే తప్పు చేశామని ప్రభుత్వం ఒప్పుకోవాలని డిమాండ్ చేశారు. గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా సింగరేణి విషయంలో జోక్యం చేసుకోలేదని గుర్తు చేశారు. సీఎంగా రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత సింగరేణిలో ఆయన వేలు పెట్టారని స్పష్టం చేశారు. రెండు, మూడు నెలల నుంచి జీతాలు ఇవ్వలేని పరిస్థితి సింగరేణిలో నెలకొందన్నారు. దీనిపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఎందుకు మాట్లాడలేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. సింగరేణిలో 26 లక్షల మెట్రిక్ టన్నుల బొగ్గుపై సీబీసీఐడీతో విచారణ జరిపేలా ఆదేశించాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు. బొగ్గు లేకుండా ఎందుకు ఆదాయపు పన్ను కట్టారో చెప్పాలంటూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను గంగుల కమలాకర్ డిమాండ్ చేశారు.



## మహిళలు ఎదుగుతుంటే ఓర్వలేని బిఆర్ఎస్

### ఫ్రీ బస్సు తీసుకొస్తే కళ్లల్లో నిప్పులు పోసుకున్నారు

### మంత్రి సీతక్క ఘాటు విమర్శలు

**హైదరాబాద్, జూన్ 9 :** మహిళలు అన్ని రంగాల్లో ఎదగాలని కాంగ్రెస్ సర్కార్ కోరుకుంటే బీఆర్ఎస్ ఏడుస్తోందని మంత్రి సీతక్క విమర్శించారు. మహిళలు ఎదిగితే బీఆర్ఎస్ ఓర్వలేకపోతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళల కోసం ఫ్రీ బస్ స్కీమ్ తీసుకొస్తే కళ్లలో నిప్పులు పోసుకుంటున్నారని బీఆర్ఎస్ పై ఫైర్ అయ్యారు. మంగళవారం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్ ప్రభుత్వం మహిళా శక్తి సభ నిర్వహించింది. మంత్రి సీతక్క ఈ సభకు హాజరై ప్రసగించారు. రాష్ట్రంలోకి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలకు రూ.61 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చామని తెలిపారు. రూ.2 వేల కోట్ల వడ్డీ డబ్బులను ప్రభుత్వమే చెల్లింస్తుదని చెప్పారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా ఉపాధి కల్పిస్తున్నామన్నారు. మూడు వేలకు పైగా మహిళా సంఘాలకు ఐకేపీ సెంటర్లు ఇచ్చామని.. వీటి ద్వారా ఆడబిడ్డలకు గతేడాది రూ.159 కోట్ల ఆదాయం వచ్చిందని తెలిపారు. రాష్ట్రంలో చదువుకోని 12 లక్షల మంది మహిళలకు చదువు చెప్పిస్తున్నామ న్నారు. 60 ఏళ్లు దాటిన మహిళలను కూడా మహిళా సంఘాల్లో చేర్చుతున్నామని తెలిపారు. గ్రామీణ మహిళలు స్వయంగా తయారు చేసే ఉత్పత్తులను ప్రపంచానికి చూపిస్తున్నామని అన్నారు.

## ప్రాజెక్టులకు అడ్డుపడ్డానని నిరూపిస్తావా

- నిరూపిస్తే వెంటనే రాజీనామా చేస్తా
- సిఎం రేవంత్‌కు కిషన్ రెడ్డి సవాల్



**న్యూఢిల్లీ, జూన్ 9 :** తెలంగాణ రాష్ట్రంలో ప్రాజెక్టులను తాను అడ్డుకుంటున్నానని నిరూపిస్తే రాజీనామాకు సిద్ధమని సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం సాధించినా తెలంగాణ ప్రజల బతుకులు మాత్రం మారలేదంటూ కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి సోకులు చేస్తున్నారంటూ గత బీఆర్ఎస్, ప్రస్తుత రేవంత్ సర్కార్ తీరును ఆయన ఎండగట్టారు. హైదరాబాద్‌లో భూములు మిగిలే పరిస్థితి లేదన్నారు. మంత్రులతోపాటు అందరూ భూ దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్ రంగం కుదేలయ్యిందని చెప్పారు. ఉద్యోగులకు వేతనాలు ఇచ్చే పరిస్థితి ప్రభుత్వానికి లేదన్నారు.సీఎం రేవంత్ రెడ్డి బెదిరింపులకు తాను భయపడే వ్యక్తిని కానన్నారు. సీఎం రేవంత్ పచ్చి అబద్దాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. సీఎం స్థాయిని మరిచి మాట్లాడుతున్నారంటూ రేవంత్‌రెడ్డిపై కిషన్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్ రెడ్డిలాగా తాను మాటకారిని కాను.. కానీ మాటపై నిలబడే వ్యక్తిని అని కిషన్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. పదవులు, అధికారం కోసం మాటలు మార్చే వ్యక్తిని తాను కానని స్పష్టం చేశారు. చిల్లర రాజకీయాలు చేయడం తనకు అలవాటు లేదన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ఎక్కడైనా తాను చర్చకు సిద్ధమని అధికార పార్టీ నేతలకు కిషన్‌రెడ్డి బహిరంగ సవాల్ విసిరారు. మీరిచ్చిన ఏ గ్యారంటీ అయినా అమలు చేశారా? అంటూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలను ఆయన సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చారని వ్యంగ్యంగా అన్నారు. దోచుకోవడం, దాచుకోవడం, ప్రజలను వంచించడంలో.. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు దొందూ దొందేనని పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యక్తిగత విమర్శలు చేస్తున్నారంటూ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అసహనం వ్యక్తం చేశారు. బీజేపీ నేతలను సీఎం రేవంత్ రెడ్డి బెదిరిస్తున్నారని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను గమనించాలంటూ తెలంగాణ సమాజానికి ఈ సందర్భంగా సూచించారు. సీఎం రేవంత్‌కు తాము గులాంలు కామన్నారు. తనకు సీఎం రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదని మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు.

## గచ్చిబౌలిలోని హిల్ రీడ్జ్ విల్లాలో దోపిడి కేసు

### 24 గంటల్లో ఛేదించామన్న శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్

**హైదరాబాద్, జూన్ 9 :** గచ్చిబౌలిలోని హిల్ రీడ్జ్ విల్లాలో దోపిడి కేసును 24 గంటల్లో ఛేదించామని శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ వెల్లడించారు. ఈ దోపిడికి పాల్పడిన ఇద్దరు నేపాలీ దొంగలను ఉత్తరప్రదేశ్‌లో అరెస్ట్ చేశామన్నారు. వారి వద్ద నుంచి 7 కిలోల బంగారంతోపాటు కిలోన్నర వెండి స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. ఈ దోపిడి జరిగిన వెంటనే ఫిర్యాదు అందడంతో.. ఆరు బృందాలను ఏర్పాటు చేశామని తెలిపారు. నిందితుల కంటే ముందే భారత్, నేపాల్ సరిహద్దుల్లోకి ఆయా బృందాలు చేరుకున్నాయని వివరించారు. తద్వారా నిందితులను అరెస్ట్ చేయడం సులువైందన్నారు. బుధవారం ఉత్తరప్రదేశ్‌లోని న్యాయస్థానంలో నిందితులను హాజరు పరిచి అనంతరం హైదరాబాద్‌కు తీసుకోస్తామని డీసీపీ శ్రీనివాస్ తెలిపారు. ఇంట్లో నేపాలీ పని మనుషులను పెట్టుకొనేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని ఈ సందర్భంగా ప్రజలకు డీసీపీ సూచించారు. హిల్ రీడ్జ్ విల్లాలో ఇంటి ఓనర్లు బయటకు వెళ్లే సమయంలో లాకర్ కీ దాచే ప్రదేశాన్ని నేపాలీ పని మనిషి దంపతులు ముందుగా గుర్తించారని తెలిపారు. ఇలా ఇంట్లో యజమానులు లేని సమయంలో ఈ దంపతులు లాకర్ ఓపెన్ చేసి బంగారం, వెండి చోరీ చేశారని వివరించారు. హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, సైబరాబాద్ పోలీసులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ చేపట్టి దోపిడి దొంగలను అరెస్ట్ చేశారని శేరిలింగంపల్లి డీసీపీ శ్రీనివాస్ వివరించారు.

# ఆఖరిలో కొనుగోళ్ల మద్దతు.. రాణించిన సూచీలు



**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. ఆఖరిలో పీఎస్‌యూ బ్యాంక్, ఫైనాన్షియల్, ఆటో స్టాక్స్‌కు కొనుగోళ్ల మద్దతు లభించడం సూచీలకు కలిసొచ్చింది. మరోవైపు ఇరాన్- ఇజ్రాయెల్ మధ్య దాడులు ఆపడం, ఇరాన్- అమెరికా మధ్య శాంతి చర్చలు కొనసాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించడం మన సూచీలపై సానుకూల ప్రభావం చూపింది. సెన్సెక్స్ ఉదయం 74,035.41 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 73,524.26) లాభాల్లో ప్రారంభమైంది. ఆరంభంలో కాసేపు నష్టాల్లోకి జారుకున్నా, తర్వాత కోలుకుంది. చివరికి 394.50 పాయింట్ల లాభంతో 73,918.76 వద్ద ముగిసింది. నిఫ్టీ 119.10 పాయింట్ల లాభంతో 23,242.10 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.36గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఇండిగో, ఎస్‌బీఐ, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బజాజ్ ఫైనాన్స్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. టైటాన్, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, ఎటర్నల్ షేర్లు నష్టాలు చవిచూశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 92 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 4332 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.






# సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు
# కొత్త హెడ్ కోచ్!!?



ఐపీఎల్ 2027 సీజన్ కోసం సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వచ్చే ఏడాది జరిగే ఐపీఎల్ కోసం కొత్త హెడ్ కోచ్‌ను నియమించాలనే ఆలోచనలో కావ్య మారన్ ఉందని జట్టు వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుత హెడ్ కోచ్ డానియల్ వెటోరి పనితీరు పట్ల సన్‌రైజర్స్ హైదరాబాద్ యాజమాన్యం అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే తదుపరి సీజన్ ప్రారంభానికి ముందే డానియల్ వెటోరిపై వేటు వేసి కొత్త హెడ్ కోచ్‌ను నియమించే అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే అనుభవజ్ఞుడైన భారతీయ కోచ్‌తో చర్చలు జరుపుతోందని, ఈ వ్యవహారంపై ఇంకా ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని జట్టుకు చెందిన ఓ అధికారి మీడియాకు తెలిపారు.ఐపీఎల్ 2024 సీజన్‌కు ముందు బ్రియాన్ లారా స్థానంలో డానియల్ వెటోరి సన్‌రైజర్స్ హైదరాబాద్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టాడు. అతని పర్యవేక్షణ, ప్యాట్ కమిన్స్ అద్భుతమైన సారథ్యంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆ సీజన్ ఫైనల్ చేరింది. కానీ తుది పోరులో కోల్‌కతా నైట్‌రైడర్స్ చేతిలో ఓడి టైటిల్‌ను చేజార్చుకుంది. ఐపీఎల్ 2025 సీజన్‌లో మాత్రం తీవ్రంగా నిరాశపర్చింది. ప్లే ఆఫ్స్ చేరకుండా ఆరో స్థానంలో నిలిచింది. తాజా సీజన్‌లో అద్వితీయమైన ప్రదర్శన కనబర్చిన సన్‌రైజర్స్ హైదరాబాద్.. ఎలిమినేటర్‌లో రాజస్థాన్ రాయల్స్ చేతిలో ఓడి టోర్నీ నుంచి నిష్క్రమించింది.డానియల్ వెటోరి హయాంలో సన్‌రైజర్స్ హైదరాబాద్ ఆడిన క్రికెట్ శైలి ఐపీఎల్ చరిత్రనే మార్చేసింది. పవర్‌ప్లేలోనే ప్రత్యర్థి బౌలర్లపై ఎదురుదాడికి దిగే సరికొత్త వ్యూహాన్ని ఆయన జట్టులో నూరిపోశారు. ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, హెన్రిచ్ క్లాసెన్‌లకు పూర్తి స్వేచ్ఛనిచ్చి టీ20 క్రికెట్ ఆడే విధానాన్ని మార్చేశారు. డానియల్ వెటోరి పర్యవేక్షణలో సన్‌రైజర్స్ హైదరాబాద్ మెరుగైన ప్రదర్శనే కనబర్చింది. కానీ టీమ్ మేనేజ్‌మెంట్ కోరుకున్న టైటిల్ దక్కలేదు. వెటోరి రాకముందు 2021, 2022, 2023 సీజన్లలో ఎస్ఆర్‌హెచ్ పాయింట్ల పట్టికలో చివరి స్థానాల్లో నిలిచింది. దాంతోనే కొత్త కోచ్ వేటలో సన్‌రైజర్స్ హైదరాబాద్ మేనేజ్‌మెంట్ పడినట్లు అర్థమవుతుంది.

## ముక్కోణపు వన్డే సిరీస్..
### ఉత్కంఠ పోరులో శ్రీలంకపై భారత్ విజయం

**దంబుల్లా:** ముక్కోణపు వన్డే సిరీస్‌లో భాగంగా దంబుల్లా వేదికగా శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో టీమ్‌ఇండియా ఘన విజయం సాధించింది. చివరివరకు ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో 8 పరుగుల తేడాతో గెలిచింది. తొలుత భారత్ 277/6 స్కోర్ చేయగా.. లక్ష్య ఛేదనలో శ్రీలంక 269 (48.5 ఓవర్లు) పరుగులకు ఆలౌటైంది. సహన్(74) అర్ధశతకంతో ఆకట్టుకున్నాడు. నిరోషన్(47), అవిష్క(45), సదీరా(46) రాణించినా మిగతా బ్యాటర్లు విఫలమవడంతో శ్రీలంకకు ఓటమి తప్పలేదు. అర్షద్, అనుకుల్, ఆయుష్, విప్రజ్ తలో రెండేసి వికెట్లు తీయగా.. అంశుల్ ఒక వికెట్ పడగొట్టాడు. అర్షద్ వేసిన చివరి ఓవర్లోనే మూడు వికెట్లు పడ్డాయి. షిరాజ్(23) రనౌటయ్యాడు. శతకం బాదిన రుతురాజ్ గైక్వాడ్.. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 277 పరుగులు చేసింది. రుతురాజ్ గైక్వాడ్ (101) శతకంతో చెలరేగాడు. కెప్టెన్ తిలక్ వర్మ (60) అర్ధశతకం చేశాడు. చివర్లో షెడ్గే (26; 14 బంతుల్లో) కీలక ఇన్నింగ్స్ ఆడాడు. వైభవ్ సూర్యవంశీ (14) నిరాశపరిచాడు. శ్రీలంక బౌలర్లలో షిరాజ్ 2 వికెట్లు పడగొట్టగా.. కరుణరత్నే, సంకేత్, వనుజా తలో వికెట్ తీశారు.



## పాకిస్థాన్‌లో ఆడటం కన్నా.. ప్రమాదకరం ఇంకేం ఉంటుంది
### బంగ్లాదేశ్ టీ20 కెప్టెన్ లిటన్ దాస్

కొన్ని నెలల క్రితం భారత్, శ్రీలంక ఉమ్మడి ఆతిథ్యంలో జరిగిన టీ20 వరల్డ్ కప్ టోర్నీ నుంచి బంగ్లాదేశ్ వైదొలగిన విషయం తెలిసిందే. దానికి ఆ దేశ క్రికెట్ బోర్డు భద్రతపరమైన కారణాలను సాకుగా చూపింది. ఐసీసీ ఎంత సర్దిచెప్పడానికి ప్రయత్నించినా.. బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు మొండి పట్టును వీడలేదు. అయితే ఈ నిర్ణయంపై బంగ్లాదేశ్ టీ20 కెప్టెన్ లిటన్ దాస్ తాజాగా ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశాడు. తమ జట్టు భారత్ వెళ్లకూడదనే నిర్ణయం బోర్డు పెద్దలే తీసుకున్నారని, ఇందులో ఆటగాళ్ల పాత్ర లేదని లిటన్ దాస్ కుండ బద్దలు కొట్టాడు. పాకిస్థాన్‌లో తుపాకుల మధ్య తాము ఆడినప్పుడు భారత్‌లో ఆడటం ఎందుకు సాధ్యం కాదని ప్రశ్నించాడు. "బోర్డు అధికారులు మాకు భారత్‌లో భద్రత లేదని చెప్పారు. అప్పుడు మేం వారితో.. 'మేమంతా పాకిస్థాన్‌లో కూడా ఆడాం కదా. అక్కడైతే మా గదుల బయట తుపాకులు పట్టుకుని నిల్చునే వారు. ఇంతకన్నా ప్రమాదకరమైన పరిస్థితులు ఇంకేముంటాయి. పాక్‌లో ఆడినప్పుడు.. భారత్‌లో ఎందుకు ఆడలేం' అని అధికారులను మేం ప్రశ్నించాం" అని లిటన్ దాస్ వివరించాడు. అయితే గతంలో లిటన్ దాస్.. బంగ్లాదేశ్ ప్రీమియర్ లీగ్‌లో మ్యాచ్ అనంతరం ఈ అంశమై విలేకరులు అడిగిన ప్రశ్నకు మరోలా సమాధానమిచ్చాడు. 'మేం వరల్డ్ కప్ ఆడతామని మీరు అనుకుంటున్నారా? నాకు, నా టీమ్‌నకు క్లారిటీ లేదు. నేనైతే సమాధానం చెప్పను. మీరు ఏం ప్రశ్న అడగాలనుకుంటున్నారో నాకు తెలుసు. కానీ అది నాకు సురక్షితం కాదు. సమాధానం చెప్పను' అని అతడు అన్నాడు. ఆటగాళ్లు, బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు సమష్టిగా టోర్నమెంట్‌లో పాల్గొనకూడదని నిర్ణయించుకున్నాయని క్రీడా సలహాదారు ఆసిఫ్ నజ్రుల్ ఇంతకుముందు పేర్కొన్నారు. ఈ వాదనను లిటన్ దాస్‌తోసిపుచ్చాడు. ఇది ఏకాభిప్రాయంతో తీసుకున్న నిర్ణయం కాదన్నాడు. ఆటగాళ్ల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోలేదని వాపోయాడు. బంగ్లాదేశ్ చివరి నిమిషంలో తమ వేదికను శ్రీలంకకు తరలించమని కోరడంతో దానికి ఐసీసీ అంగీకరించలేదు. దీంతో బంగ్లాదేశ్ అర్ధాంతరంగా మెగా టోర్నీ నుంచి వైదొలిగింది. దీంతో ఐసీసీ.. స్కాట్లాండ్‌కు వరల్డ్‌కప్‌లో ఆడే అవకాశం కల్పించిన విషయం తెలిసిందే.

# విలేకరిపై హర్మన్‌ప్రీత్ కౌర్ ఆగ్రహం




జూన్ 12 నుంచి ఇంగ్లాండ్ వేదికగా మహిళల టీ20 ప్రపంచకప్ 2026 ప్రారంభం కానుంది. ఈ టోర్నీకి ముందు జరిగిన ప్రెస్ మీట్‌లో భారత కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ తీవ్ర ఆగ్రహానికి గురయ్యారు. "ఇది మీకు చివరి ప్రపంచకప్ అవుతుందా?" అని ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు.. "నేను తప్పుకోవాలని మీరు కోరుకుంటున్నారా?" అంటూ ఎదురు ప్రశ్న వేశారు. 2025 వన్డే ప్రపంచకప్ గెలిచిన భారత్, ఈ టోర్నీలోనూ అంచనాలతో బరిలోకి దిగుతోందని, ఒత్తిడిని అధిగమించి రాణిస్తామని హర్మన్ ధీమా వ్యక్తం చేశారు. మరో నాలుగు రోజుల్లో మహిళల టీ20 ప్రపంచకప్ ప్రారంభం కానుంది. జూన్ 12 నుంచి ఇంగ్లాండ్ వేదికగా ఈ టోర్నీ జరగనుంది. ఇందుకోసం ఇప్పటికే ఈ టోర్నీలో పాల్గొనే 12 జట్లూ అక్కడికి చేరుకుని.. సన్నాహకాలు ప్రారంభించాయి. హర్మన్ ప్రీత్ కౌర్ సారథ్యంలోని టీమిండియా సైతం ముమ్మర సాధన చేస్తోంది. అయితే టోర్నీ ప్రారంభానికి ముందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో భారత కెప్టెన్ హర్మన్ ప్రీత్ కౌర్.. ఓ దశలో ఆగ్రహానికి గురయ్యారు. విలేకరి వేసిన ప్రశ్నకు ఆమె ఎదురు ప్రశ్న వేశారు. ఈ ప్రెస్ మీట్‌లో ఓ విలేకరి.. "ఈ టీ20 ప్రపంచకప్ మీకు చివరిది అవుతుందా" అని ప్రశ్నించాడు. ఈ ప్రశ్న హర్మన్‌కు కోపం తెప్పించింది. వెంటనే ఆమె.. "నేను తప్పుకోవాలని మీరు కోరుకుంటున్నారా" అని ఎదురు ప్రశ్న వేశారు. దీనికి సదరు విలేకరి బదులిస్తూ.. "మీ భవిష్యత్ ప్రణాళికల గురించి తెలుసుకునేందుకే ఈ ప్రశ్న అడిగా. టీ20 ఫార్మాట్ నుంచి తప్పుకునేందుకు టైమ్ కాలేదని మీరు భావిస్తున్నందుకు సంతోషిస్తున్నా" అని అన్నారు. అయినా.. హర్మన్ ప్రీత్ కౌర్ కోపం మాత్రం తగ్గలేదు. "మరి అలాంటప్పుడు ఈ ప్రశ్న ఎందుకు అడుగుతున్నారు?" అని మరోసారి ఎదురు ప్రశ్న వేశారు.కాగా మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో భారత్ విజేతగా నిలిచింది. భారత్ వేదికగా జరిగిన ఈ టోర్నీలో టీమిండియా విజేతగా నిలిచింది. దీంతో ఈ టోర్నీలోనూ భారత్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతోంది. ఈ నేపథ్యంలో ఈ విషయంపై కూడా హర్మన్ మాట్లాడారు. "వన్డే ప్రపంచకప్ తర్వాత మాపై సహజంగానే అంచనాలు వస్తాయి. ఒక రకంగా మహిళల క్రికెట్‌కు ఇది సానుకూల అంశం. వ్యక్తిగతంగా నేను బయటి నుంచి వచ్చే ఒత్తిడి గురించి ఆలోచించకుండా.. ఉండేందుకే ప్రయత్నిస్తా. ప్రస్తుతం ఏం చేయాలనేదానపైనే నా ఫోకస్ ఉంటుంది" అని హర్మన్ ప్రీత్ కౌర్ వ్యాఖ్యానించారు. ఈ టోర్నీలో పాల్గొనే మొత్తం 12 జట్లను రెండు గ్రూప్‌లు విభజించి మ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. గ్రూప్-1లో భారత్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ నెదర్లాండ్స్. గ్రూప్-2లో ఇంగ్లండ్, న్యూజిలాండ్, వెస్టిండీస్, శ్రీలంక, ఐర్లాండ్, స్కాట్లాండ్ జట్లు ఉన్నాయి.

# మహ్మద్ సిరాజ్ స్థానంలో.. ప్రసిద్ధ్ కృష్ణ



భారత క్రికెట్ జట్టు త్వరలో ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనకు వెళ్లనుంది. జూన్ 26న ఐర్లాండ్‌తో మొదటి టీ20, జూన్ 28న రెండో టీ20 మ్యాచ్ ఆడనుంది. అనంతరం జులై 1 నుంచి ఇంగ్లాండ్‌తో తలపడనుంది. ఇందులో భాగంగా అయిదు టీ20లు ఆడనుంది. అయితే ఐర్లాండ్, ఇంగ్లాండ్‌తో మ్యాచుల్లో సిరాజ్‌కు విశ్రాంతినిచ్చారు. అతడికి బదులు ప్రసిద్ధ్ కృష్ణకు 15 మంది సభ్యుల బృందంలో స్థానం కల్పించారు. సిరాజ్.. వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. 'బీసీసీఐ వైద్య బృందం, టీమ్ మేనేజ్‌మెంట్‌తో చర్చల అనంతరం వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా సిరాజ్‌కు విశ్రాంతి ఇవ్వాలని సూచించారు' అని బీసీసీఐ ఓ ప్రకటనలో తెలిపింది.

**ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలకు భారత జట్టు :** శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్ (వికెట్ కీపర్), శివ్ దూబె, తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), నితీశ్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, హర్షిత్ రాణా, అర్షదీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీ, ప్రసిద్ధ్ కృష్ణ




## ఇక నచ్చినట్టుగా ఇన్‌స్టా ప్రొఫైల్ పోస్టుల ఆర్డర్

ఇన్‌స్టాగ్రామ్ ఎప్పటికప్పుడు కొత్త అప్‌డేట్‌లను తీసుకువస్తుంటుంది. యూజర్లు ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న మరో ఫీచర్‌తో ముందుకొచ్చింది. ఇన్‌స్టా ప్రొఫైల్‌లోని పోస్టులను డిలీట్ చేయకుండా, రీపోస్టు చేయకుండానే ఇకపై నచ్చినట్టుగా పోస్టుల ఆర్డర్‌ను సెట్ చేసుకోవచ్చు. ఇందుకోసం 'రీ ఆర్డర్ గ్రిడ్' ఆప్షన్‌ను తీసుకొస్తుంది. దీంతో ప్రొఫైల్ పోస్టుల ఆర్డర్‌పై యూజర్లకు పూర్తి నియంత్రణ రానుంది. వారి అభిరుచికి తగినట్టుగా ప్రొఫైల్ గ్రిడ్ మార్చుకోవచ్చు. ఇందుకు సంబంధించిన వీడియోను ఇన్‌స్టాగ్రామ్ తన బ్లాగ్‌లో పోస్టు చేసింది. ఇంతకుముందు ఇన్‌స్టా ప్రొఫైల్‌లో పోస్టులు క్రమపద్ధతిలో కనిపించేవి. అంటే తాజా కంటెంట్ ముందు వరుసలో దర్శనమిస్తుంది. గతంలో చేసిన పోస్టులు ప్రొఫైల్ గ్రిడ్‌లో ఎక్కడో చివరకు చేరేవి. దీంతో నచ్చిన కంటెంట్‌ను డిలీట్ చేసి మళ్లీ రీపోస్టు చేసుకోవాల్సిన పరిస్థితి. దీనికి చెక్ పెట్టేందుకు ఇన్‌స్టాగ్రామ్ రీ ఆర్డర్ గ్రిడ్ ఆప్షన్ ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్‌తో ఇకపై యూజర్ తనకు నచ్చినట్టుగా ప్రొఫైల్ పోస్టుల గ్రిడ్‌ను సెట్ చేసుకోవచ్చు. దీంతో పోస్టుల ఆర్డర్ మాత్రమే మారుతుంది. కంటెంట్ అప్‌లోడ్ సమయాల్లో ఎలాంటి మార్పులు ఉండవు. ఈ ఫీచర్‌ను ఇన్‌స్టాగ్రామ్ రోల్‌ఔట్ చేసింది. దశలవారీగా అందరికీ అందుబాటులోకి రానుంది. ముందుగా ఇన్‌స్టాగ్రామ్ ఓపెన్ చేసి ప్రొఫైల్ పేజీలోకి వెళ్లాలి. ఆర్డర్ మార్చాలనుకుంటున్న పోస్టుపై లాంగ్ ప్రెస్ చేయగానే ఓ మెనూ వస్తుంది. అందులో రీ ఆర్డర్ గ్రిడ్ ఆప్షన్ ఎంచుకోవాలి. అన్ని పోస్టులు కనిపించే డెడికేటెడ్ ఎడిటింగ్ స్క్రీన్ కనిపిస్తుంది. దీంతో మీకు నచ్చిన ఆర్డర్‌లో పోస్టులను మార్చుకోవచ్చు. ఆ తర్వాత అప్‌డేట్ అయిన ప్రొఫైల్ లేఅవుట్ కనిపిస్తుంది.

## డ్రైవింగ్ లైసెన్స్ చెల్లుబాటు ఇక 50 ఏళ్లు?



దేశవ్యాప్తంగా లక్షల మంది వాహనదారులకు ఊరట కల్పించేలా కేంద్రప్రభుత్వం కీలక ఆలోచన చేస్తోంది. డ్రైవింగ్ లైసెన్స్ చెల్లుబాటు గడువును 20 ఏళ్ల నుంచి 50 ఏళ్లకు పెంచే అంశాన్ని పరిశీలిస్తోంది. అదే జరిగితే డ్రైవింగ్ లైసెన్స్ కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే అవసరం తప్పుతుంది. డ్రైవింగ్ లైసెన్స్ కాలపరిమితితో పాటు మరిన్ని ప్రతిపాదనలు రహదారి మంత్రిత్వశాఖ పరిశీలనలో ఉన్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రస్తుతం ఎవరైనా డ్రైవింగ్ లైసెన్స్ తీసుకుంటే 20 ఏళ్ల వరకు మాత్రమే అది చెల్లుబాటు అవుతుంది. ఆపై అవసరమైన పత్రాలు సమర్పించి లైసెన్స్‌ను రెన్యువల్ చేయించుకోవాలి. కొన్ని సందర్భాల్లో వైద్య ధ్రువీకరణ పత్రం కూడా అవసరం పడుతుంది. ఈ క్రమంలోనే కాలపరిమితిని 50 ఏళ్లకు పెంచాలనే ప్రతిపాదన తెరపైకి వచ్చింది. అయితే, దీనివల్ల రెన్యువల్‌పై రావాల్సిన ఆదాయం తగ్గిపోతుందని రాష్ట్ర ప్రభుత్వాలు ఆందోళన వ్యక్తంచేస్తున్నట్లు సంబంధిత అధికారి తెలిపారు. మరోవైపు వాహన యాజమాన్య హక్కు (వెహికల్ ఓనర్‌షిప్) బదిలీ, పర్మిట్ రెన్యువల్ ప్రక్రియను పూర్తిగా ఆన్‌లైన్ చేయడం వంటి అంశాలనూ పరిశీలిస్తున్నట్లు రవాణా మంత్రిత్వ శాఖ వర్గాలు పేర్కొన్నాయి. దీనివల్ల పేపర్‌వర్క్ తగ్గడంతో పాటు, పౌరులు రవాణా శాఖ కార్యాలయాలకు తరచూ వెళ్లే అవసరం తప్పుతుందని తెలిపాయి. అయితే, ప్రస్తుతం ఈ ప్రతిపాదనలన్నీ పరిశీలన దశలోనే ఉన్నాయని, దీనిపై చర్చలు ఇంకా ప్రాథమిక దశలోనే ఉన్నట్లు పేర్కొన్నాయి.



## ఏఐ ప్రాణాంతక ముప్పు కాదు.. ఐటీకి ఎన్నడూ లేని అవకాశం
### టీసీఎస్ ఛైర్మన్ చంద్రశేఖరన్ కీలక వ్యాఖ్యలు

ఐటీ రంగంపై కృత్రిమ మేధ ప్రభావం గురించి నెలకొన్న ఆందోళనల నేపథ్యంలో టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఏఐ ప్రాణాంతకమైన ముప్పు కాదని, అదొక అవకాశమని వెల్లడించారు. సంస్థ 31వ వార్షిక సర్వసభ్య సమావేశంలో వాటాదారులతో తాజాగా ఆయన మాట్లాడారు. ఏఐతో ప్రపంచ టెక్నాలజీ మార్కెట్ విస్తరించడానికి సిద్ధంగా ఉందని, ఐటీ రంగానికి కొత్త వ్యాపార అవకాశాలు వస్తాయని చంద్రశేఖరన్ ఆశాభావం వ్యక్తంచేశారు. "ప్రస్తుతం ఐటీ మోడల్‌కు ఏఐ ప్రాథమిక ముప్పు అని కొందరు చెబుతున్నారు. కానీ నేను ఈ పరిస్థితులను భిన్నంగా చూస్తున్నాను. ఐటీ రంగానికి ఇప్పటివరకు లభించని ముఖ్యమైన అవకాశం అని భావిస్తున్నాను. ప్రస్తుతం టీసీఎస్ భారీగా ఏఐ ఏజెంట్లను అభివృద్ధి చేస్తోంది. కంపెనీలో ఉద్యోగులు, ఏఐ ఏజెంట్లు సమాన సంఖ్యలో ఉండేరోజు ఎంతో దూరంలో లేదు" అని పేర్కొన్నారు.

**గతంలో మాదిరిగా నియామకాలు ఉండవు..**

"మనుషులు చేసే కొన్ని పనులను ఏఐ ఏజెంట్లు చేయడం మొదలుపెట్టాయి. అందుకే టీసీఎస్ గతంలో మాదిరిగా భారీ ఎత్తున నియామకాలు చేపట్టదు. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్, వ్యాపార కార్యకలాపాల్లో కృత్రిమ మేధ భాగం అవుతుండటంతో.. నియామకాల విషయంలో మార్పు ఒక్క టీసీఎస్‌కే పరిమితం కాదు. అదే సమయంలో ఉద్యోగులను తగ్గించుకునే ప్రణాళికలు టీసీఎస్‌కు లేవు. ఉద్యోగులు, ఏజెంట్లు కలిసి పనిచేయడం మరింత పెరుగుతుంది. దాంతో కొత్త నైపుణ్యాలకు డిమాండ్ పెరుగుతుంది. అలాగే గత నాలుగు త్రైమాసికాలుగా సంస్థ ఏఐ ఆదాయం స్థిరంగా పెరుగుతూ వస్తోంది" అని చంద్రశేఖరన్ వెల్లడించారు.

చైతన్యం
తెలుగు దినపత్రిక




## ఏఐ రంగంలోకి రిలయన్స్ ఇన్ఫ్రా.. షేరు అప్పర్ సర్క్యూట్

**ముంబై, జూన్ 8 ::**

రిలయన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, అత్యాధునిక సాంకేతిక సేవల రంగంలోకి అడుగుపెడుతున్నట్లు ప్రకటించింది. పారిశ్రామికవేత్త అనిల్ అంబానీకు చెందిన ఈ సంస్థ భవిష్యత్ సాంకేతిక అవకాశాలను దృష్టిలో ఉంచుకుని కొత్త వ్యాపార విస్తరణకు శ్రీకారం చుట్టింది.స్టాక్ ఎక్స్ఛేంజీలకు సమర్పించిన వివరాల్లో భాగంగా కంపెనీ తన అనుబంధ సంస్థల ద్వారా ఏఐ సేవలు, డిజిటల్ టెక్నాలజీ ఆధారిత కార్యకలాపాలను చేపట్టనున్నట్లు వెల్లడించింది. ఈ ప్రణాళికలో భాగంగా మూడు అనుబంధ సంస్థల పేర్లను మార్చింది. వాటికి రిలయన్స్ ఏఐ వరల్డ్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ ఏఐ అపెక్స్ ప్రైవేట్ లిమిటెడ్, రిలయన్స్ ఏఐ వన్ ప్రైవేట్ లిమిటెడ్ అనే పేర్లు ఖరారు చేసింది.ఏఐ రంగ ప్రవేశ ప్రకటనతో పెట్టుబడిదారుల్లో ఉత్సాహం నెలకొంది. ఈ వార్త వెలువడిన వెంటనే కంపెనీ షేరు బీఎస్ఈలో 5 శాతం పెరిగి రూ.86.17 వద్ద అప్పర్ సర్క్యూట్‌ను తాకింది. గత ఏడాది కాలంలో షేరు విలువ గణనీయంగా తగ్గినప్పటికీ, ఇటీవల నెల రోజులుగా కోలుకుంటూ మంచి లాభాలను నమోదు చేస్తోంది.కంపెనీ ఆర్థిక ఫలితాలు కూడా ఆశాజనకంగా ఉన్నాయి. 2026 మార్చితో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ రూ.918 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇదే కాలంలో కార్యకలాపాల ద్వారా రూ.4,001 కోట్ల ఆదాయం ఆర్జించింది.ం



## పోస్టాఫీస్ ఆర్‌డీనా ఎస్‌బీఐ ఆర్‌డీనా ఏదిలో ఎక్కువ రాబడి

**హైదరాబాద్, జూన్ 8 ::**

నెలనెలా కొంత మొత్తాన్ని పొదుపు చేస్తూ భవిష్యత్తు కోసం నిధిని సమకూర్చుకోవాలనుకునే వారికి రికరింగ్ డిపాజిట్ (ఆర్‌డీ) ఒక మంచి పెట్టుబడి మార్గంగా నిలుస్తోంది. మార్కెట్ ఒడిదుడుకుల ప్రభావం లేకుండా స్థిరమైన రాబడిని అందించే ఈ పథకం ముఖ్యంగా రిస్క్‌కు దూరంగా ఉండే మదుపరులను ఆకర్షిస్తోంది.ప్రస్తుతం అందుబాటులో ఉన్న వడ్డీ రేట్ల ప్రకారం నెలకు రూ.10,000 చొప్పున ఐదేళ్ల పాటు పోస్టాఫీస్ ఆర్‌డీలో పెట్టుబడి పెడితే మెచ్యూరిటీ సమయంలో సుమారు రూ.7,14,364 లభించే అవకాశం ఉంది. అదే మొత్తాన్ని ఐదేళ్ల పాటు ఎస్‌బీఐ ఆర్‌డీలో జమ చేస్తే సుమారు రూ.7,06,797 అందుతుంది. అంటే పోస్టాఫీస్ ఆర్‌డీ ద్వారా దాదాపు రూ.8,000 వరకు అదనపు ప్రయోజనం పొందవచ్చు.రికరింగ్ డిపాజిట్ అనేది ముందుగా నిర్ణయించిన కాలపరిమితి వరకు ప్రతి నెలా నిర్దిష్ట మొత్తాన్ని జమ చేసే పొదుపు పథకం. చిన్న మొత్తాలతోనే పెట్టుబడి ప్రారంభించవచ్చు. క్రమశిక్షణతో పొదుపు చేయాలనుకునే వారికి ఇది అనుకూలంగా ఉంటుంది.పోస్టాఫీస్ ఆర్‌డీలో నెలకు కనీసం రూ.100తో ఖాతా ప్రారంభించవచ్చు. గరిష్ఠ పెట్టుబడికి ఎలాంటి పరిమితి లేదు. అయితే ఖాతా ప్రారంభించిన మూడు సంవత్సరాల తర్వాత మాత్రమే ముందస్తు ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. మెచ్యూరిటీకి ముందే ఖాతాను మూసివేస్తే సాధారణ పొదుపు ఖాతా వడ్డీ రేటు ప్రకారమే లెక్కలు వేస్తారు.ఎస్‌బీఐలో కూడా రూ.100తో ఆర్‌డీ ఖాతా ప్రారంభించవచ్చు. అయితే నెలవారీ వాయిదాలు ఆలస్యమైతే జరిమానా విధిస్తారు. ఐదేళ్ల వరకు ఉన్న ఆర్‌డీలకు ప్రతి రూ.100పై నెలకు రూ.1.50 చొప్పున జరిమానా ఉంటుంది. ఐదేళ్లకు మించిన కాలపరిమితి ఉన్న ఖాతాలకు ప్రతి రూ.100పై నెలకు రూ.2 చొప్పున ఫైన్ వసూలు చేస్తారు. వరుసగా ఆరు నెలల పాటు వాయిదాలు చెల్లించకపోతే ఖాతా ముందుగానే మూసివేసే అవకాశం ఉంటుంది.సీనియర్ పౌరులకు ఎస్‌బీఐ ప్రత్యేకంగా అదనపు వడ్డీ ప్రయోజనాన్ని అందిస్తోంది. సాధారణ ఖాతాదారులకు 6.30 శాతం నుంచి 6.50 శాతం వరకు వడ్డీ లభిస్తుండగా, సీనియర్ సిటిజన్లకు అదనంగా 0.50 శాతం ఎక్కువ వడ్డీ అందుతోంది. దీంతో వారికి 6.80 శాతం నుంచి 7 శాతం వరకు వడ్డీ పొందే అవకాశం ఉంటుంది.స్థిరమైన ఆదాయం, భద్రత, క్రమబద్ధమైన పొదుపు లక్ష్యంగా పెట్టుకునే వారికి పోస్టాఫీస్, ఎస్‌బీఐ ఆర్‌డీలు రెండూ మంచి ఎంపికలే. అయితే ప్రస్తుత వడ్డీ రేట్ల ప్రకారం చూస్తే పోస్టాఫీస్ ఆర్‌డీ కొంత మెరుగైన రాబడిని అందిస్తోంది.

## మారుతి నుంచి కొత్త ఎస్‌యూవీల దండు..

**న్యూఢిల్లీ, జూన్ 8 :**



మారుతి సుజుకీ దేశీయ మార్కెట్లో మారుతున్న వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా తన వ్యూహాన్ని మార్చుకుం టోంది. 'విజన్ 3.0' ప్రణాళికలో భాగంగా ఎస్‌యూవీ విభాగంపై ప్రత్యేక దృష్టి సారిం చిన సంస్థ, రాబోయే సంవత్సరాల్లో తన మోడళ్ల సంఖ్యను 19 నుంచి 29కు పెంచా లని లక్ష్యంగా పెట్టుకుంది. ముఖ్యంగా మధ్యతరగతి కుటుం బాలు, పెద్ద కుటుంబాలను ఆకర్షించేలా కొత్త హైబ్రిడ్ సాంకేతికతతో కూడిన వాహనాలను తీసుకురావడానికి సిద్ధమవుతోంది. ఈ జాబితాలో అత్యంత ఆసక్తిని రేకెత్తిస్తున్న మోడల్ ఫ్రాంక్స్ ఫేస్‌లిఫ్ట్. ఇందులో కొత్త తరం స్ట్రాంగ్ హైబ్రిడ్ ఇంజిన్‌ను అందించే అవకాశం ఉంది. ఈ సాంకేతి కతతో లీటరు పెట్రోలుకు సుమారు 35 కిలోమీటర్ల వరకు మైలేజీ లభించవచ్చని అంచనాలు వ్యక్తమవుతున్నాయి. పెరుగుతున్న ఇంధన ధరల నేపథ్యంలో ఈ కారు మధ్యతరగతి విని యోగదారులకు ఆకర్ష ణీయ ఎంపికగా మారే అవకాశం ఉంది. ఇప్ప టికే మార్కెట్లో మంచి ఆదరణ పొందు తున్న గ్రాండ్ విటారాను కూడా కొత్త రూపంలో తీసుకురాను న్నారు. ప్రస్తుతం ఉన్న ఐదు సీట్ల మోడల్‌కు తోడు మూడు వరుసల సీట్లతో కూడిన ఏడు సీట్ల వెర్షన్‌ను అభివృద్ధి చేస్తున్నారు. ఎక్కువ మంది కుటుంబ సభ్యులతో ప్రయాణించే వారికి అనువుగా ఈ వాహనం రూపొంద నుంది. విశాలమైన అంతర్గత స్థలం, అధిక బూట్ స్పేస్‌తో ఈ మోడల్ పెద్ద ఎస్‌యూవీ విభాగంలో గట్టి పోటీ ఇవ్వనుందని భావిస్తున్నారు.

## బంగారం ధరలకు బ్రేక్..

**హైదరాబాద్, జూన్ 8 ::**



గత వారం నుంచి కొనసాగుతున్న బంగారం ధరల తగ్గుదల ఈ వారం ఆరంభంలోనూ కొనసాగింది. అంతర్జా తీయ మార్కెట్‌లో బంగారం ధరలు బలహీనపడటంతో దేశీయ మార్కెట్‌లోనూ పసిడి ధరలు తగ్గుముఖం పట్టాయి. సోమవారం ఉదయం హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,690కు చేరగా, క్రితం ముగింపు ధరతో పోలిస్తే రూ.1,040 మేర తగ్గింది. అదే సమయంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.950 తగ్గి రూ.1,39,050 వద్ద నమోదైంది.బంగారం ధరలు తగ్గినా వెండి ధరల్లో మాత్రం ఎలాంటి మార్పు కనిపించలేదు. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.2.70 లక్షల వద్ద స్థిరంగా కొనసాగుతోంది. విజయవాడ మార్కెట్‌లో కూడా దాదాపు ఇదే స్థాయి ధరలు నమోదవుతున్నాయి. ఇటీవల వరుసగా పెరిగిన పసిడి ధరలు సామాన్య కొనుగోలుదారులను ఆందోళనకు గురి చేయగా, తాజా తగ్గుదలతో నగల కొనుగోలుకు ఆసక్తి చూపుతున్న వారిలో కొంత ఊరట కనిపిస్తోంది.దేశంలోని ఇతర ప్రధాన నగరాల్లో కూడా బంగారం ధరలు తగ్గుముఖం పట్టాయి. చెన్నైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,53,490గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం రూ.1,40,700 వద్ద కొనసాగుతోంది. ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,51,690 కాగా, 22 క్యారెట్ల బంగారం రూ.1,39,050 వద్ద నమోదైంది. దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,840గా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,39,200గా ఉంది.




## ఉద్యోగులకు డీఏ ఊరట పలు రాష్ట్రాల్లో పెంపు

**న్యూఢిల్లీ, జూన్ 8 ::**

దేశవ్యాప్తంగా పెరుగుతున్న ద్రవ్యోల్బణం, నిత్యావసర వస్తువుల ధరల నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, బ్యాంకు సిబ్బందికి కరువు భత్యం పెంపు రూపంలో ఊరట లభిస్తోంది. అఖిల భారత వినియోగదారుల ధరల సూచీ ఆధారంగా పలు రాష్ట్ర ప్రభుత్వాలు డీఏ, డీఆర్ పెంపులను ప్రకటించగా, పెండిం గ్‌లో ఉన్న బకాయిల చెల్లింపుల ప్రక్రియ కూడా వేగవంత మవుతోంది.అస్సాం ప్రభుత్వం ఉద్యోగులు, పెన్షనర్లకు కరువు భత్యం మరియు కరువు ఉపశమనాన్ని మరో 2 శాతం పెంచింది. దీంతో మొత్తం డీఏ 60 శాతానికి చేరుకుంది. ఈ నిర్ణయం వల్ల సుమారు 8 లక్షల మందికి పైగా లబ్ది చేకూరనుంది. పెరిగిన భత్యం జూలై 5 నుంచి అమల్లోకి రానుంది.బీహార్ ప్రభుత్వం వివిధ వేతన సంఘాల పరిధిలో ఉన్న ఉద్యోగులకు 5 శాతం నుంచి 9 శాతం వరకు డీఏ పెంపును ప్రకటించింది. అదే విధంగా ఒడిశా ప్రభుత్వం ఉద్యోగులకు 2 శాతం డీఏ పెంచి, ఆ మొత్తాన్ని మే నెల జీతాలు, పెన్షన్లతో కలిపి ఖాతాల్లో జమ చేసింది.పలు రాష్ట్రాల్లో పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిల చెల్లింపులపై కూడా చర్యలు ప్రారంభమయ్యాయి. మహారాష్ట్ర ప్రభుత్వం 5వ, 6వ, 7వ వేతన సంఘాల పరిధిలోని ఉద్యోగులకు గత నవంబర్, డిసెంబర్, జనవరి నెలలకు సంబంధించిన సుమారు రూ.800 కోట్ల డీఏ బకాయిల విడుదలకు ఆమోదం తెలిపింది.పంజాబ్ ప్రభుత్వం 2021 జూలై నుంచి 2024 మార్చి వరకు పేరుకుపోయిన డీఏ బకాయిల చెల్లింపుల అంశాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం డీఏ బకాయిల అంశంపై సుప్రీంకోర్టు ఆదేశాలను అమలు చేస్తామని ప్రకటించింది .కర్ణాటకలో రోడ్డు రవాణా సంస్థ ఉద్యోగ సంఘాలు జీతాల పెంపుతో పాటు 38 నెలల డీఏ బకాయిలను ఒకే విడతలో చెల్లించాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ అంశంపై ఆందోళన కార్యక్రమాలకు కూడా సిద్ధమవుతున్నట్లు సమాచారం.ఇక బ్యాంకింగ్ రంగంలో కూడా ఉద్యోగులకు ఊరట లభించింది. భారతీయ బ్యాంకుల సంఘం మే, జూన్, జూలై నెలలకు సంబంధించిన సవరించిన కరువు భత్యం రేట్లను ప్రకటించింది. ఈ కొత్త రేట్లు అన్ని స్థాయిల బ్యాంకు ఉద్యోగులు, అధికారులకు వర్తించనున్నాయి.ప్రస్తుతం పాలు, కూరగాయలు, ఇంధన ధరలు పెరుగుతున్న నేపథ్యంలో రానున్న జూలై నెలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు మరో 2 నుంచి 3 శాతం వరకు అదనపు డీఏ పెంపు లభించే అవకాశముందని ఉద్యోగ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

## టాటా ఈవీలపై భారీ తగ్గింపులు

**హైదరాబాద్, జూన్ 8 ::**



టాటా మోటార్స్ తన ఎలక్ట్రిక్ వాహనాల విక్రయాలను మరింత పెంచేందుకు జూన్ నెలలో ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. ఎలక్ట్రిక్ కారు కొనుగోలు చేయాలని భావిస్తున్న వినియోగదారులకు గ్రీన్ బోనస్‌లు, ఎక్స్ఛేంజ్ బెనిఫిట్లు, స్క్రాపేజ్ ప్రోత్సాహకాల రూపంలో భారీ ప్రయోజనాలు అందిస్తోంది. కంపెనీ ప్రకటించిన తాజా ఆఫర్ల ప్రకారం కర్వ్ ఈవీ మోడల్‌పై గరిష్ఠంగా రూ.3.35 లక్షల వరకు తగ్గింపు లభిస్తోంది. హారియర్ ఈవీపై రూ.2.75 లక్షల వరకు ప్రయోజనాలు అందుబాటులో ఉన్నాయి. పంచ్ ఈవీ, టియాగో ఈవీ మోడళ్లపై రూ.1.45 లక్షల వరకు తగ్గింపులు ఉండగా, నెక్సాన్ ఈవీ కొనుగోలుదారులు రూ.50 వేల వరకు లాభం పొందే అవకాశం ఉంది.దేశంలో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు టాటా మోటార్స్ ఈ ప్రత్యేక ఆఫర్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. పెరు గుతున్న ఇంధన ధరలు, పర్యావరణ పరిరక్షణపై అవగాహన నేపథ్యంలో ఈవీలకు డిమాండ్ పెరుగుతుం డటంతో కంపెనీ వినియోగదారులను ఆకర్షించే దిశగా అడుగులు వేస్తోంది.అయితే ఈ తగ్గింపులు అన్ని వేరియం ట్లకు ఒకే విధంగా ఉండవు. మోడల్, వేరియంట్, ప్రాంతం, స్టాక్ లభ్యత ఆధారంగా ఆఫర్లలో మార్పులు ఉండొచ్చు. అలాగే ఎక్స్ఛేంజ్ బోనస్, స్క్రాపేజ్ బెనిఫిట్లను కొన్ని సందర్భాల్లో ఒకేసారి పొందడం సాధ్యం కాకపో వచ్చు.తక్కువ ధరలో ఆధునిక సాంకేతికతతో కూడిన ఎలక్ట్రిక్ వాహనాన్ని సొంతం చేసుకోవాలనుకునే వారికి ఇది మంచి అవకాశంగా భావిస్తున్నారు.




## దీర్ఘకాలిక పెట్టుబడులపై ఎల్ఐసీ దృష్టి

**న్యూఢిల్లీ, జూన్ 8 ::**

భారతీయ జీవిత బీమా కార్పొరేషన్ దీర్ఘకాలిక పెట్టుబడి సాధనాల కోసం అన్వేషణను ముమ్మరం చేసింది. ముఖ్యంగా యాన్యుటీ పాలసీలకు సంబంధించిన భవిష్యత్ చెల్లింపులను దృష్టిలో ఉంచుకుని, మరిన్ని దీర్ఘకాలిక పెటుబడి అవకాశాలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందని సంస్థ భావిస్తోంది.ఎల్ఐసీ సీఈఓ, ఎండీ ఆర్ దొరైస్వామి మాట్లాడుతూ, దీర్ఘకాలిక పెట్టుబడి సాధనాల అభివృద్ధి కోసం భారతీయ రిజర్వ్ బ్యాంక్, భారతీయ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డు, బీమా నియంత్రణ మరియు అభివృద్ధి ప్రాధికార సంస్థలతో చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఎక్కువ మంది పాలసీదారులు యాన్యుటీ పాలసీల వైపు మొగ్గు చూపుతున్నారని, వాటి కింద 30 నుంచి 40 ఏళ్ల వరకు చెల్లింపులు కొనసాగించాల్సి ఉంటుందని ఆయన వివరించారు. అందువల్ల ఆ బాధ్యతలకు అనుగుణంగా సుదీర్ఘ కాలానికి స్థిరమైన రాబడులు అందించే పెట్టుబడి సాధనాలు అవసరమని పేర్కొన్నారు. మారుతున్న మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొత్త పెట్టుబడి అవకాశాలను గుర్తించేందుకు ఐఆర్‌డీఏఐ కూడా కసరత్తు చేస్తోందని దొరైస్వామి వెల్లడించారు. భవిష్యత్తులో బీమా రంగ అవస రాలను దృష్టిలో ఉంచుకుని పెట్టుబడి విధానాల్లో మార్పులు చోటు చేసుకునే అవకాశ ముందని తెలిపారు. మరోవైపు ఆర్థిక సాంకేతిక రంగంలో అడుగుపెట్టే అవకాశాలను కూడా ఎల్ఐసీ పరిశీలిస్తోంది. ఇందుకోసం ప్రత్యేక ఫిన్‌టెక్ సంస్థను ఏర్పాటు చేయాలా లేదా ఇప్పటికే కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఫిన్‌టెక్ కంపెనీలో భాగస్వామ్యం పొందాలా అనే అంశంపై అధ్యయనం కొనసాగుతోందని దొరైస్వామి చెప్పారు. ఎల్ఐసీ వాటాల్లో మరింత విక్రయం విషయంలో తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వానిదేనని ఆయన స్పష్టం చేశారు.



## గ్యాస్ ధరల పెంపు అనివార్యం కేంద్ర మంత్రి వివరణ

**ధార్వాడ్, జూన్ 8 ::**

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న అసాధారణ పరిస్థితులు, అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌లో ఏర్పడిన సంక్షోభాల కారణంగానే వంట గ్యాస్ ధరలను పెంచాల్సి వచ్చిందని కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి తెలిపారు. కర్ణాటకలోని ధార్వాడ్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, గ్యాస్ ధరల పెంపు పట్ల కేంద్ర ప్రభుత్వం కూడా బాధపడుతోందని, అయితే అంతర్జాతీయ పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని చెప్పారు. ప్రస్తుతం ఎల్‌పీజీ సరఫరా పరిమిత వనరులపైనే ఆధారపడుతోందని ఆయన పేర్కొన్నారు. దేశీయ అవసరాలను తీర్చేందుకు ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం సుదూర దేశాల నుంచి కూడా గ్యాస్‌ను దిగుమతి చేసుకుంటోందన్నారు. దీంతో రవాణా ఖర్చులు, కొనుగోలు వ్యయం భారీగా పెరిగాయని వివరించారు. విదేశాల నుంచి గ్యాస్ రవాణాకు 40 నుంచి 45 రోజుల సమయం పడుతుండటంతో బీమా వ్యయాలు కూడా గణనీయంగా పెరిగాయని తెలిపారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం గృహ వినియోగ ఎల్‌పీజీ సిలిండర్ ధరపై మరో రూ.29 పెంపును ప్రకటించింది. గత మూడు నెలల వ్యవధిలో ఇది రెండోసారి ధరల పెంపు కావడం గమనార్హం. అంతకుముందు మార్చి నెలలో కూడా ఒక్కో సిలిండర్‌పై రూ.60 పెంచారు. అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు, గ్యాస్ ధరలు పెరగడం ఈ నిర్ణయాలకు ప్రధాన కారణమని ప్రభుత్వం చెబుతోంది.ం

# విద్యాసంస్థల్లో మాదక ద్రవ్యాలపై నిఘా!



**ఇటీవలి కాలంలో మాదక ద్రవ్యాల పట్టివేత ఆందోళన కలిగిస్తోంది. ఎక్కడికక్క నిత్యం ఎక్కో ఓ చోట మాదక ద్రవ్యాలు పట్టుబడుతూనే ఉన్నాయి. ఉమమడి తెలుగు రాష్ట్రాల్లో గంజాయి విపరీతంగా సరఫరా అవుతోంది. ఈగిల్ టీమ్‌లు పనిచేస్తున్నా, డ్రగ్స్ సరఫరా ఆగడం లేదు. చాపకింద నీరులా డ్రగ్స్ రవాణా సాగుతుతోంది. కాలేజీలు, స్కూళ్లు తెరుస్తున్న వేళ ప్రభుత్వాలు అప్రమత్తం కావాలి. మాదక ద్రవ్యాలు చిన్నారులను చిదిమేయకుండా చూడాలి. తల్లిదండ్రులు కూడా పిల్లల కదలికలను గమనిస్తూ ఉండాలి. ఎవరు ఎవరితో వెళుతున్నారు..ఎక్కడికి అన్నది గుర్తించాలి. మాదక ద్రవ్యాల ముఠాలు విద్యార్థులను లక్ష్యంగా చేసుకని వ్యాపారాలు చేస్తున్నాయి. కఠినంగా వ్యవహరించకపోతే యువత తీవ్ర ప్రమాదంలో పడేలా ఉంది. పిల్లల ప్రవర్తనను, వారు ఎక్కడెక్కడి వెళుతున్నారన్నది తల్లిదండ్రుల నిరతంరం గమనించాలి. వారరు ఎవరి వలలో అయినా పడుతున్నారా అన్నది గుర్తించాలి. విద్యా సంస్థల్లో అవసరమైతే చెకింగ్స్ పెట్టాలి. ఈ రకంగా పిల్లలపై దుష్ప్రభావం చూపకుండా చేయాలి.**

మాదక ద్రవ్యాల ముఠాలు ఇప్పటికే ఐటి రంగాన్ని, సినిమా రంగాన్ని కేడా ప్రభావితం చేస్తున్నాయి. డ్రగ్స్ పార్టీలు కలకలం రేపుతున్నాయి. ఫామ్‌హౌజ్ పార్టీల్లో డ్రగ్స్ వాడకం పెరిగింది. ఇటీవల పలు కేసుల్లో ఇది నిరూపితం అయ్యింది. ఇతర దేశాలతో పోల్చితే భారతదేశంలో మాదకద్రవ్యాల వినియోగం తక్కువగా ఉంది. అయితే ప్రపంచ వ్యాప్తంగా మాదకద్రవ్యాల అక్రమ రవాణాలో భారత్ క్రమేణా కీలక పాత్ర వహిస్తోంది. సహజంగానే ఇది ఆందోళన కలిగించే అంశం. విశ్వవ్యాప్తంగా ఉత్పత్తి అవుతోన్న హెరాయిన్‌లో 95శాతం థాయిలాండ్, బర్మా, ఇరాన్, ఆఫ్ఘానిస్తాన్, పాకిస్థాన్ లలోనే ఉత్పత్తి అవుతోంది. ఈ దేశాల మధ్య ఉన్న భారత్‌కు మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టడం కత్తి మీద సాముగా ఉంది. మాదక ద్రవ్యాల అక్రమరవాణాకు భౌగోళికంగా భారత్ అనువుగా ఉంది. దీంతో అంతర్జాతీయ ముఠాలు భారత్‌పై కన్నేసి ఉంచాయి. భారత్ నుంచి విదేశాలకు నిత్యం రాకపోకలు సాగించే ప్రవాసులను పావులుగా వాడుకోవడానికి ఆ మాఫియా ముఠాలు శతవిధాలుగా ప్రయత్నిస్తున్నాయి. మాదక ద్రవ్యాలన్నింటిలోనూ ఖరీదైన హెరాయిన్‌ను భారతదేశంలో ప్రతి రోజు సగటున 28 లక్షల మంది ఒక టన్ను మేరకు వినియోగిస్తున్నట్టు ఒక సర్వేలో వెల్లడయింది. కేంద్ర ప్రభుత్వమే స్వయంగా ఈ విషయాన్ని తెలిపింది. దీన్ని బట్టి మాదక ద్రవ్యాల వినియోగం ఎంతగా పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఒక్క హెరాయిన్ ద్వారా భారత్‌లోకి ప్రతి సంవత్సరం 1.44 లక్షల కోట్ల రూపాయల సొమ్ము మనీలాండరింగ్ ద్వారా వస్తుందని కూడా కేందప్రభుత్వ అధ్వర్యంలోని జాతీయ మాదక ద్రవ్యాల నియంత్రణ సంస్థ అంచనా వేసింది. ఆరంభంలోనే ఈ అక్రమాన్ని నిర్మూలించడానికి సమగ్ర చర్యలు తీసుకోకపోతే తెలుగు రాష్ట్రాల, పంజాబ్‌కు తేడా లేకుండాపోతుంది. మరీ ముఖ్యంగా స్కూళ్లు, కాలేజీలు లక్ష్యంగా ముఠాలు పనిచేస్తున్నట్లు ఇటీవల గుర్తించారు. పిల్లు మాదక ద్రవ్యాలకు బానిసలైతే వారిని దారిలోకి తీసుకుని రావడం కష్టం. అందువల్ల ఈ ముఠాల మూలాలను కనుగొని వాటిని నిర్మూలించాల్సి ఉంది.

తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రవాసులతో పాటుగా దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన ప్రవాసుల ద్వారా వారికే తెలియకుండా మాదక ద్రవ్యాలను విదేశాలకు సరఫరా చేస్తున్నట్లుగా ఇప్పటి వరకు బహిర్గతమైన కేసుల ద్వారా తెలుస్తోంది. గల్ఫ్ దేశాల్లో మాదక ద్రవ్యాల రవానా, సేవనం పై కఠిన ఆంక్షలు ఉన్నాయి. అక్కడ చాలామంది కఠిన శిక్షలకు గురవుతున్నారు. మాదక ద్రవ్యాల అక్రమ రవాణా నేరంపై గల్ఫ్ దేశాలలో ముఖ్యంగా కువైత్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రవాసులు అధిక సంఖ్యలో జైళ్ళలో మగ్గుతున్నారు. కువైత్ కేంద్ర కారాగారంలో మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలపై శిక్ష అనుభవిస్తున్న భారతీయ ఖైదీలలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారే అత్యధికంగా ఉన్నారు. హెరాయిన్ కంటే స్వల్ప ప్రభావం కలిగిన ఔషధ మందులు, గంజాయిని రవాణా చేస్తూ పట్టుబడ్డ వారు యు.ఏ.ఇ., ఖతర్ తదితర దేశాలలోని జైళ్ళలో మగ్గుతున్నారు. దురదృష్టవశాత్తు వీరి నేరాల విషయమై స్వదేశంలోని పోలీసులు లోతుగా విచారణ చేయలేకపోతున్నారు. కొన్ని కేసులలో దర్యాప్తునకు సహకరించడానికి కుటుంబ సభ్యులు ముందుకు రావడం లేదు. మరి కొన్ని కేసులలో స్మగ్లింగ్ ముఠాలు గల్ఫ్ జైళ్ళలో మగ్గుతున్న వారి కుటుంబ సభ్యులకు నెలకు కొంత మొత్తం పారితోషికం ఇస్తున్నారు. దీంతో సంబంధిత ఖైదీల కుటుంబాలు కూడా దర్యాప్తునకు సహకరించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి.

విదేశాలకు అక్రమ రవాణా అటుంచి స్వదేశంలోనూ మాదక ద్రవ్యాల వినియోగం పెరిగిపోతోంది. హైదరాబాద్‌తో సహా దేశవ్యాప్తంగా పలు నగరాలలో యువతీయువకులు మాదక ద్రవ్యాల వ్యసనానికి గురవుతున్నారు. గల్ఫ్‌లో పుట్టిపెరిగిన కొంత మంది పిల్లలను వారి తల్లిదండ్రులు ఉన్నత విద్యాభ్యాసానికై హైదరాబాద్‌కు పంపించడానికి డ్రగ్స్ కారణంగా భయపడుతున్నారు. ఈ క్రమంలో స్కూళ్లు, కాలేజీల్లో నిఘా పెంచాలి. పిల్లలు ఎవరితో వెళుతున్నారో గుర్తించాలి. కాలేజీలు, స్కూళ్ల పరిసరాల్లో సిసి కెమెరాలను పెంచాలి. దీంతో పిల్లల యోగక్షేమాలకు కూడా అవకాశం ఏర్పడుతుంది. దేశంలో యువతను డ్రగ్స్ మహమ్మారి నుంచి కాపడే యత్నం చేయాలి. డ్రగ్స్ రవాణాపై మరింత కఠనంగా వ్యవహరిస్తే తప్ప ఇది సాధ్యం కాదు.

# నీట్ రీ ఎగ్జామ్‌కు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- పేపర్ తయారీ నుంచి, ప్రింటింగ్ వరకు రహస్యం
- పేపర్ తయారీదారులంతా రహస్య ప్రదేశానికి తరలింపు




**న్యూఢిల్లీ, జూన్ 8 :** మే 3న జరిగిన నీట్ పరీక్షలో పేపర్ లీకేజీ వివాదం దేశవ్యాప్తంగా పెను సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో జూన్ 21న దేశవ్యాప్తంగా నిర్వహించ బోయే రీ టెస్ట్‌ను అత్యంత పారదర్శకంగా, లీకులకు ఏమాత్రం తావులేకుండా నిర్వహించేందుకు కేంద్ర ప్రభుత్వం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మునుపెన్నడూ లేని విధంగా ఒక అసాధారణ భద్రతా వ్యూహాన్ని సిద్ధం చేశాయి. ఈసారి క్వశ్చన్ పేపర్లు లీక్ అవ్వకుండా ఉండేందుకు ఏకంగా భారత వైమానిక దళం సహాయం తీసుకోనున్నారు. ఈ మేరకు రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, సమాచార శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా మధ్య జరిగిన ఒక ఉన్నత స్థాయి సమావేశంలో ఈ వ్యూహంపై సుదీర్ఘంగా చర్చించారు. గతంలో క్వశ్చన్ పేపర్లను ప్రింటింగ్ ప్రెస్ నుంచి పరీక్ష కేంద్రాలకు తరలించే రవాణా సమయంలోనే లీకేజీ ముఠాలు చేతివాటం ప్రదర్శించినట్లు దర్యాప్తులో తేలింది. ఈ లోపాన్ని సరిదిద్దడానికి.. ప్రధానమంత్రి కార్యాలయం పర్యవేక్షణలో సరికొత్త చర్యలు చేపడుతున్నారు. దీని ప్రకారం.. క్వశ్చన్ పేపర్లను అత్యంత సురక్షితమైన ఎయిర్‌ఫోర్స్ విమానాలు, హెలికాప్టర్ల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాలకు తరలిస్తారు. దీనివల్ల రవాణాలో జరిగే ఆలస్యం తగ్గడమే కాకుండా.. అనధికారిక వ్యక్తులు క్వశ్చన్ పేపర్లను తాకే అవకాశం కూడా ఉండదు. ఈసారి భద్రతను ఏ స్థాయిలో పటిష్టం చేశారంటే.. క్వశ్చన్ పేపర్లను తయారు చేసే నిపుణులు, మోడరేటర్లు, అనువాదకులను పరీక్ష జరిగే జూన్ 21వ తేదీ వరకూ ఒక రహస్య ప్రాంతంలో పూర్తిగా నిర్బంధంలో ఉంచారు. బయటి ప్రపంచంతో వారికి ఎలాంటి సంబంధాలు లేకుండా కఠిన నిఘా ఏర్పాటు చేశారు. క్వశ్చన్ పేపర్ల బాక్సులకు హైటెక్ జీపీఎస్ ట్రాకింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేస్తున్నారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థుల బయోమెట్రిక్ గుర్తింపును పకడ్బందీగా పరిశీలిస్తారు. రీ-ఎగ్జామ్‌కు ముందు సోషల్ మీడియాలో నకిలీ పేపర్లు అమ్ముతూ విద్యార్థులను మోసం చేసే ముఠాలపై కఠిన చర్యలు తీసుకునేందుకు.. మరోవైపు సైబర్ విభాగాన్ని రంగంలోకి దించారు. గతంలో జరిగిన తప్పుల కారణంగా పరీక్ష రద్దయినందున, ఈ రీ-టెస్ట్ కోసం హాజరయ్యే విద్యార్థుల నుంచి ఎలాంటి అదనపు ఫీజు వసూలు చేయడం లేదని విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ స్పష్టం చేశారు. దీనికి అయ్యే పూర్తి ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని, అభ్యర్థులు ఎలాంటి వదంతులను నమ్మకుండా ప్రశాంతంగా పరీక్షకు సిద్ధం కావాలని ఎన్టీఏ కోరింది. మరో రెండు వారాల్లో నీట్ యూజీ 2026 రీ-ఎగ్జామినేషన్ జరగనుంది. పేపర్ లీక్ ఆరోపణలతో ఇప్పటికే ఓసారి పరీక్షను రద్దు చేయడంతో రీ-టెస్ట్ నిర్వహణ విషయంలో ఎన్‌టీఏ అత్యంత అప్రమత్తతతో వ్యవహరిస్తోంది. పేపర్ తయారీ దశ నుంచే కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేసింది. రీ-ఎగ్జామ్ ప్రశ్నపత్రాల తయారీలో పాల్గొన్న నిపుణులను రహస్య ప్రదేశంలో లాక్‌డౌన్‌లో ఉంచినట్లు తెలుస్తోంది. ఈమేరకు విశ్వసనీయ వర్గా లను ఉటంకిస్తూ జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. నీట్ యూజీ పేపర్ తయారుచేసిన నిపుణులు, పర్యవేక్షకులు, ట్రాన్స్‌లేటర్లు సహా ఈ పక్రియలో భాగస్వామ-ులైన ప్రతిఒక్కరినీ ప్రస్తుతం అత్యంత భద్రత కలిగిన రహస్య ప్రాంతంలో ఉంచినట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. వీరిపై భద్రతా అధికారులు నిరంతర పర్యవేక్షణ ఉంచారని తెలిపాయి. మొ-బైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, స్మార్ట్‌వాచీలు, ఇతర కమ్యూనికేషన్ పరికరాలేవీ వీరికి అందుబా టులో ఉంచలేదట. కేవలం అనుమతి పొందిన సిబ్బందికి మాత్రమే ఈ ప్రాంగణంలోకి ప్రవేశం కల్పిస్తున్నారు. జూన్ 21న నీట్ రీ-ఎగ్జామ్ పూర్తయ్యేంతవరకు వీరు ఈ లాక్‌డౌన్‌లోనే ఉ ండనున్నట్లు సదరు వర్గాలు పేర్కొన్నాయి. పేపర్ తయారీ నుంచి ప్రింటింగ్, ప్యాకేజింగ్, స్టోరేజీ, రవాణా, పంపిణీ వరకు అన్ని దశల్లో బహుళ అంచెల భద్రతా వ్యవస్థను అమలుచేస్తున్నారు. పేపర్ రవాణా కోసం వాయుసేన విమానాలను వినియోగించనున్నారు. ఇదిలాఉండగా.. రీ-ఎగ్జామ్ పేపర్ సైతం లీక్ అయిందంటూ ఇటీవల వార్తలు వచ్చాయి. దీన్ని ఎన్‌టీఏ తీవ్రంగా ఖండించింది. సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న ఈ దుష్ప్రచారం అవాస్తవం, మోసపూరితమని పేర్కొంది. అభ్యర్థులు, వారి తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని, మోసగాళ్ల మాటలు నమ్మొద్దని విజ్ఞప్తి చేసింది. జూన్ 21న దేశవ్యాప్తంగా 551 నగరాల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి 5.15 వరకు నీట్ యూజీ రీ-ఎగ్జామినేషన్ జరగనుంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

## 24 క్యారెట్ల ధర రూ.1,51,690కు చేరిక



**న్యూఢిల్లీ, జూన్ 8 :** గత వారమంతా తగ్గిన బంగారం ధరలు అదే ట్రెండ్‌ను కొనసాగిస్తున్నాయి. ఈ వారం మొదటి రోజునే మళ్లీ ధరల్లో కోత పడింది. భారత్‌లో మేలిమి బంగారం ధర సగటున రూ.1000 మేర తగ్గింది. వెండి మాత్రం స్థిరంగా కొనసాగు తోంది. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, సోమవారం ఉదయం 10.30 గంటల సమయంలో హైదరాబాద్ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,51,690కు పడిపోయింది. క్రితం ముగింపుతో పోలిస్తే ధరలో రూ.1,040ల మేర కోత పడింది. 22 క్యారెట్ల 10 గ్రాముల పసిడి కూడా రూ.950ల మేర తగ్గి రూ.1,39,050కు చేరుకుంది. నగరంలో వెండి ధర మాత్రం స్థిరంగా కొనసాగుతోంది. కిలో వెండి రూ.2.7 లక్షలుగా ఉంది. విజయవాడలో కూడా దాదాపుగా ఇవే ధరలు కొనసాగుతున్నాయి. దేశంలోని ఇతర నగరాల విషయానికి వస్తే చెన్నైలో ప్రస్తుతం 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి ధర రూ.1,53,490గా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,40,700 గా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రూ.1,51,690ల వద్ద కొనసాగుతుండగా 22 క్యారెట్ల పసిడి రూ.1,39,050ల వద్ద ట్రేడవుతోంది. దేశరాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం (10 గ్రాములు) ధర రూ.1,51,840గా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.1,39,200గా ఉంది. వివిధ నగరాల్లో కిలో వెండి ధర రూ.2.6 లక్షల నుంచి రూ.2.7 లక్షల మధ్య కొనసాగుతోంది.

### ఆశాజనకంగా
# నైరుతి విస్తరణ

## పలు ప్రాంతాల్లో తగ్గిన పగటి ఉష్ణోగ్రతలు

**హైదరాబాద్, జూన్ 8 :** నైరుతి రుతుపవనాలు ఆశాజనకంగా ముందుకు విస్తరిస్తున్నాయి. దీనిప్రభావంతో చాలా ప్రాంతా ల్లో పగటి ఉష్ణోగ్రతలు పడిపోయాయి. రెండు, మూడు రోజుల్లో తెలంగాణలోకి రుతుపవనాలు ప్రవేశిస్తాయని అధికారులు తెలిపారు. వచ్చే నాలుగు రోజులు భారీ వర్షా లు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడిం చింది. ఓ మోస్తరు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. వికారాబాద్, సంగారెడ్డి, నారాయణ పేట, మహబూబ్‌నగర్, గద్వాల, వనపర్తి, నాగర్‌కర్నూల్, నల్లగొండ, రంగారెడ్డి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ నగరం లో సాయంత్రం నుంచి రాత్రి వరకు పశ్చిమ-దక్షిణ ప్రాం తాల్లో ఓ మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని పేర్కొ న్నది. ఈనెల 10వతేదీ వరకు హైదరాబాద్ నగరానికి ఎల్లో అలర్ట్ జారీచేసింది. నాలుగు రోజులు నగరంలో భారీ వర్షాలతోపాటు ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని తెలిపింది. గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని పేర్కొన్నది. గడిచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వనపర్తి, వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, హైదరాబాద్, యాదాద్రి -భువనగిరి జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురిసినట్లు వాతావరణశాఖ అధికారులు తెలిపా రు. వనపర్తి జిల్లా ఏదుల మండలంలో అత్యధికంగా 5.08 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైంది. వికారాబాద్ జిల్లా తాండూరులో 4.73 సెంటీమీటర్లు, చౌదాపూర్‌లో 3.58, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా బాచుపల్లిలో 4.06, రంగారెడ్డి జిల్లా మాడ్గులలో 4.44, వనపర్తి జిల్లా రేవెల్లిలో 3.38, పన్గల్‌లో 2.72, జోగుళాంబ గద్వాల జిల్లా అ లంపూర్‌లో 2.56, యాదాద్రి-భువనగిరి జిల్లాలో 2.48సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది.

### నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో
# చేపమందు పంపిణీ

- ఏర్పాట్లను పరిశీలించిన సిపి సజ్జన్నార్
- పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు
- పలు ప్రాంతాల్లో ట్రాఫిక్ డైవర్షన్



**హైదరాబాద్, జూన్ 8 :** చేప మందు పంపిణీ సందర్భంగా నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో భద్రతా ఏర్పాట్లను హైదరాబాద్ సీపీ సజ్జనార్ పరిశీలించారు. భద్రతా ఏర్పాట్లపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. క్యూలైన్లు, కౌంటర్లు, మినీ కమాండ్ కంట్రోల్ సెంటర్ పని తీరును పరిశీలించారు. సీపీతో పాటు జాయింట్ సీపీ తఫ్సీర్ ఇక్బాల్, ట్రాఫిక్ జాయింట్ సీపీ జోయల్ డేవిస్, గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్ ఏర్పాట్లను పరిశీలించారు. ఇప్పటికే నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేప మందు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. దీంతో నాంపల్లి మెట్రో పరిసర ప్రాంతాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. వాహనాలు నెమ్మదిగా కదులుతున్న పరిస్థితి. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో భక్తుల కోసం చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా వైద్య, అగ్నిమాపక శాఖలు ప్రత్యేక ఏర్పాట్లు చేశాయి. చేప ప్రసాదం కోసం వచ్చిన వారి కోసం 3 హెల్త్ క్యాంప్‌లను అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితుల కోసం 5 అంబులెన్సులను సిద్ధం చేశారు. అస్వస్థతకు గురైన వారికి అక్కడికక్కడే ప్రాథమిక చికిత్స అందించనున్నారు. అవసరమైతే ఉస్మానియా ఆస్పత్రికి తరలింపుకు ఏర్పాట్లు చేశారు. వైద్య సిబ్బందితో హెల్త్ టీమ్ 24 గంటలూ అప్రమత్తంగా ఉండనుంది. భద్రతా చర్యల్లో భాగంగా 3 ÷ర్ ఇంజిన్లు అందుబాటులో ఉన్నాయి. భారీ జనసందోహం నేపథ్యంలో ప్రత్యేక అత్యవసర సేవలను ఏర్పాటు చేశారు. చేప ప్రసాదం కోసం వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సదుపాయాలను అధికారులు కల్పించారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో చేపమందు పంపిణీకి అన్ని ఏర్పాట్లు పూ-ర్తయ్యాయి. ప్రభుత్వం తరఫున లక్షకు పైగా చేప పిల్లల ఏర్పాటు చేశారు. తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చారు. ఇప్పటికే దాదాపు 50 వేల మంది నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకున్నారు. సాయంత్రం 7 గంటల నుంచే క్యూలైన్లలో ఉండనున్నారు. రాత్రి 9 గంటల 1 నిమిషానికి చేపమందు పంపిణీ ప్రారంభంకానుంది.శుభ ముహూర్తం ప్రకారమే చేపమందు పంపిణీని నిర్వాహకులు ప్రారంభించనున్నారు. ఉబ్బసం, ఆస్తమా బాధితులు భారీ సంఖ్యలో తరలివస్తున్నారు. భద్రత, వైద్య సదుపాయాలు, తాగునీటి ఏర్పాట్లతో అధికారులు సిద్ధమయ్యారు. చేపమందు పంపిణీ నేపథ్యంలో నాంపల్లి పరిసరాల్లో ప్రత్యేకంగా ట్రాఫిక్ నిబంధనలు విధించారు.చేప ప్రసాదం పంపిణీ కార్యక్రమానికి భారీ ఏర్పాట్లు చేసినట్లు సీపీ సజ్జనార్ తెలిపారు. నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో ఈ రోజు రాత్రి 9 గంటల నుంచి చేప ప్రసాదం పంపిణీ ప్రారంభం కానుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి సంబంధించి మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, అజారుద్దీన్ ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. ఇప్పటికే దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి సుమారు 25 వేల మంది హైదరాబాద్‌కు చేరుకున్నారని వెల్లడించారు. చేప ప్రసాదం పంపిణీ సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వెయ్యి మంది పోలీసులతో భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సీపీ తెలిపారు. భద్రతా చర్యలను గోల్కొండ డీసీపీ చంద్ర మోహన్ పర్యవేక్షిస్తారని చెప్పారు. అలాగే ట్రాఫిక్ సమస్యలు రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, నాంపల్లి పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ మళ్లింపులు అమలు చేస్తున్నామని వెల్లడించారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ఐదు అంబులెన్సులను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి వివిధ భాషల్లో సూచనలు, సమాచారాన్ని అందిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్‌లో నివసించే వారు రద్దీని దృష్టిలో ఉంచుకుని వీలైతే మంగళవారం వచ్చి చేప ప్రసాదం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అందరికీ సరిపడా చేప ప్రసాదం అందుబాటులో ఉందని, ఎలాంటి పుకార్లను నమ్మవద్దని సూచించారు. ఎన్జీవో సంస్థల వద్ద కూడా పోలీసు భద్రత ఏర్పాటు చేసినట్లు తెలిపారు. షీ టీమ్స్, మఫ్టీ పోలీసులు, టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిరంతరం పెట్రోలింగ్ నిర్వహిస్తారని పేర్కొన్నారు. గతంలో జరిగిన కొన్ని ఆరోగ్య అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఈసారి మరింత కట్టుదిట్టమైన భద్రత, వైద్య సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో కార్యక్రమం జరుగనున్న నేపథ్యంలో భక్తులు పోలీసుల సూచనలు పాటించి సహకరించాలని సీపీ సజ్జనార్ కోరారు.

### పశ్చిమాసియాలో
# మళ్లీ ఉద్రిక్తతలు

## ఇరాన్‌ను వీడాలని భారత్ అడ్వైజరీ

**న్యూఢిల్లీ, జూన్ 8 :** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య మరోసారి తీవ్రస్థాయిలో దాడులు జరుగుతున్నాయి. దీంతో పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ పరిణామాల నేపథ్యంలో టెహ్రాన్‌లోని భారత ఎంబసీ అడ్వైజరీ జారీ చేసింది. తక్షణమే ఇరాన్‌ను వీడాలని అక్కడి భారత పౌరులకు సూచించింది. పశ్చిమాసియాలో నెలకొన్న తాజా పరిణామాల దృష్ట్యా ప్రస్తుతానికి భారత పౌరులు ఇరాన్‌కు ప్రయాణాలను మానుకోవాలని సూచిస్తున్నాం. ఇక, ఇరాన్‌లో ఉన్న భారత పౌరులు అందుబాటులో ఉన్న రవాణా మార్గాల్లో వెంటనే ఆ దేశాన్ని వీడాలని హెచ్చరిస్తున్నాం అని ఎంబసీ తమ అడ్వైజరీలో వెల్లడించింది. ఫిబ్రవరి 28న పశ్చిమాసియాలో ఘర్షణలు మొదలైన నాటినుంచి భారత్ పలుమార్లు ఇలాంటి ప్రయాణ సూచనలు జారీ చేసింది. యుద్ధం ప్రారంభమైన తర్వాత దాదాపు 1600 మందికి పైగా భారత పౌరులను ఇరాన్ నుంచి తరలించింది. ఇక, ఈ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇటీవల పశ్చిమాసియా దేశాల నుంచి దాదాపు 6 లక్షల మంది భారత పౌరులు స్వదేశానికి తిరిగొచ్చినట్లు విదేశాంగశాఖ వెల్లడించింది. ఇదిలాఉండగా.. ఆదివారం అర్ధరాత్రి నుంచి ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ఘర్షణలు మళ్లీ తీవ్రస్థాయికి చేరుకున్నాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన దాడికి ప్రతీకారంగా ఇరాన్ దాడులు మొదలుపెట్టింది. దీంతో ఇజ్రాయెల్ దీటుగా ప్రతిస్పందించింది. టెహ్రాన్‌కు చెందిన మషహర్ పెట్రోకెమికల్ ఎ÷-లాంట్‌పై దాడి చేసింది. ఈ విషయాన్ని ఇజ్రాయెల్ మిలిటరీ వెల్లడించింది. ఈ ఘటనలో ప్లాంట్ తీవ్రంగా ధ్వంసమైనట్లు తెలుస్తోంది. నైరుతి ఇరాన్‌లో పెట్రో కెమికల్స్ ఎగుమతుల్లో మషహర్ కాంప్లెక్స్ అత్యంత కీలకమైనది.

# మ్యూచువల్ ఫండ్ రంగంలోకి ఆల్ఫాగ్రెప్




దిల్లీ: మ్యూచువల్ ఫండ్ పరిశ్రమలోకి ఆల్ఫాగ్రెప్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ అడుగుపెట్టడానికి సిద్ధమైంది. వచ్చే నెలలో సంస్థ తమ తొలి పథకాన్ని తీసుకురానుంది. రాబోయే 3-5 ఏళ్లలో రూ.25,000- 30,000 కోట్ల నిర్వహణలోని ఆస్తుల(ఏయూఎం)ను లక్ష్యంగా పెట్టుకున్నామని ఆల్ఫాగ్రెప్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజ్‌మెంట్ సీఈఓ భౌతిక్ అంబానీ తెలిపారు. మ్యూచువల్ ఫండ్ కార్యకలాపాల ప్రారంభానికి కంపెనీ ఇప్పటికే సెబీ అనుమతి పొందింది. ఆల్ఫాగ్రెప్ మొట్టమొదటి న్యూ ఫండ్ ఆఫర్ (ఎన్ఎఫ్ఓ)గా మల్టీ అసెట్ అలొకేషన్ ఫండ్‌ను తీసుకురానుంది. ఈ పథకం జులై 6న ప్రారంభమై 20న ముగియనుంది. ఈ ఫండ్ ద్వారా సమీకరించిన నిధులను ఈక్విటీ, డెట్, మనీ మార్కెట్‌తో పాటు పసిడి, వెండి, ఇతర ఈటీఎఫ్‌లలో పెట్టుబడులు పెట్టనున్నారు. మార్కెట్‌లో ఉన్న ఇతర ఫండ్స్ కంటే భిన్నమైన, ప్రత్యేకమైన ఉత్పత్తులను అందించడమే తమ ప్రధాన ఉద్దేశమని అంబానీ వెల్లడించారు. 2010లో ఆల్ఫాగ్రెప్‌ను మోహిత్ ముత్రేజా, ప్రశాంత్ మిత్తల్ కలిసి స్థాపించారు. ప్రస్తుతం సంస్థకు 8 దేశాల్లో కార్యాలయాలు, 500 మందికి పైగా ఉద్యోగులు ఉన్నారు.




# చరిత్ర సృష్టించిన భారత్

- భారత్ చేతిలో చిత్తుచిత్తుగా ఓడిన అఫ్ఘనిస్థాన్..
- ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో భారీ విజయం!
- భారత స్పిన్‌కు అఫ్గాన్ ఆటగాళ్లు కాకావికాలం
- తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకు ఆలౌట్
- రెండో ఇన్నింగ్స్‌లో 112 పరుగులకే ప్యాకప్
- ఏడు వికెట్లతో సత్తాచాటిన మానవ్ సుతార్
- నిప్పులు చెరిగిన కుల్దీప్, వాషింగ్టన్ సుందర్





**ముల్లాన్‌పూర్ :** ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఏకైక టెస్టులో అఫ్ఘనిస్థాన్ జట్టు చిత్తుచిత్తుగా ఓడింది. తొలి ఇన్నింగ్స్‌లో 152 పరుగులకు ఆలౌట్ అయిన అఫ్ఘన్.. రెండో ఇన్నింగ్స్‌లో 112 పరుగులకే ముగించింది. టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 564/8 పరుగులు చేయడంతో.. ఈ టెస్టులో భారత్ ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ టెస్టుతో డెబ్యూ చేసిన మానవ్ సుతార్ ఓవరాల్‌గా ఏడు వికెట్లు తీసుకుని సత్తా చాటాడు. భారత్ - అఫ్ఘనిస్థాన్ మధ్య జరిగిన ఏకైక టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. మూడు రోజుల్లో ముగిసిన ఈ టెస్టులో టీమిండియా ఆధిపత్య ధోరణి ప్రదర్శించింది. ఆరంభం నుంచి ఏకపక్షంగా సాగిన ఈ టెస్టులో టీమిండియా ఇన్నింగ్స్ 300 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. డబ్ల్యూటీసీ ఛాంపియన్ షిప్ 2025 -27లో టీమిండియాకు ఈ విజయం చాలా సపోర్ట్ ఇవ్వనుంది. ముల్లాన్‌పూర్ వేదికగా జరిగిన ఈ టెస్టులో మూడో రోజు అఫ్ఘనిస్థాన్ రెండుసార్లు ఆలౌట్ అయింది. తొలి ఇన్నింగ్స్‌లో 113/5తో మూడో రోజు ఆట మొదలుపెట్టిన అఫ్ఘనిస్థాన్.. మొదటి సెషన్‌లోనే 152 పరుగులకే ఆలౌట్ అయింది. ఫాలో ఆన్ ప్రారంభించిన అఫ్ఘనిస్థాన్ లంచ్ బ్రేక్‌కి ముందు ఎలాంటి వికెట్లు కోల్పోలేదు. లంచ్ బ్రేక్ తర్వాత టీమిండియా పేసర్ మొహమ్మద్ సిరాజ్ తొలి వికెట్ తీసుకోగా.. ఆ తర్వాత వాషింగ్టన్ సుందర్ అఫ్ఘనిస్థాన్ బ్యాటర్లను పెవిలియన్‌కు క్యూ కట్టించాడు. ఓపెనర్ సెడికుల్లా అటల్ క్రీజులో ఉన్నంత సేపు కొంచెం పోరాడిన అఫ్ఘనిస్థాన్ ఆ తర్వాత నుంచి కుప్పకూలింది. దాంతో మూడో రోజు ఆట మిగిలుండగానే అఫ్ఘనిస్థాన్ కేవలం 112 పరుగులకే ఆలౌట్ అయింది. అఫ్ఘనిస్థాన్ బ్యాటర్లలో సెడికుల్లా అటల్ 42, రహ్మనుల్లా గుర్బాజ్ 24, రహ్మత్ షా 13 పరుగులు చేయగా.. మిగతా అందరూ సింగిల్ డిజిట్‌కే పెవిలియన్ బాట పట్టారు. భారత బౌలర్లలో సుందర్ 4, కుల్దీప్ 3, మానవ్ సుతార్ 1, సిరాజ్ 1 వికెట్ పడగొట్టారు. అంతకు ముందు తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 127 ఓవర్లు ఆడి 8 వికెట్ల నష్టానికి 564 పరుగులు చేసి డిక్లేర్ ఇచ్చింది. కేఎల్ రాహుల్ 100, శుభ్‌మన్ గిల్ 126, సాయి సుదర్శన్ 81, రిషభ్ పంత్ 81, వాషింగ్టన్ సుందర్ 52 పరుగులు చేశాడు. ఈ టెస్టుతో ఎంట్రీ ఇచ్చిన యువ స్పిన్నర్ మానవ్ సుతార్ తొలి ఇన్నింగ్స్‌లో ఆరు, రెండో ఇన్నింగ్స్ ఒకటి ఓవరాల్‌గా ఏడు వికెట్లు పడగొట్టి రికార్డు సృష్టించాడు. 412 పరుగుల భారీ లోటుతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన అఫ్గానిస్థాన్ 35.5 ఓవర్లలో 112 పరుగులకే కుప్పకూలింది. ఓపెనర్ సెదిఖుల్లా అటల్(80 బంతుల్లో 5 ఫోర్లు, సిక్స్‌తో 42), రెహ్మనుల్లా గుర్బాజ్(24 బంతుల్లో 3 ఫోర్లు, సిక్స్‌తో 24) టాప్ స్కోరర్లుగా నిలిచారు. వాషింగ్టన్ సుందర్(3/30), కుల్దీప్ యాదవ్(4/36) అఫ్గాన్ పతనాన్ని శాసించారు. మానవ్ సుతార్‌కు ఒక వికెట్ దక్కింది. గాయంతో షరాఫుద్దిన్ అష్రఫ్ బ్యాటింగ్‌కు రాలేదు. 14 పరుగుల వ్యవధిలోనే అఫ్గాన్ చివరి 6 వికెట్లు కోల్పోవడం గమనార్హం.భారత బౌలర్లలో మానవ్ సుతార్(6/33) 6 వికెట్లతో అఫ్గాన్ పతనాన్ని శాసించగా.. ప్రసిధ్ కృష్ణ(3/37) మూడు వికెట్లతో సత్తా చాటాడు. వాషింగ్టన్ సుందర్(1/21) ఒక వికెట్ దక్కింది. భారత్‌కు 412 పరుగుల భారీ ఆధిక్యం దక్కింది. టెస్ట్ క్రికెట్ అనుభవలేమి అఫ్గాన్ కొంపముంచింది. అఫ్గాన్ బ్యాటింగ్ వైఫల్యంతో మూడో రోజు ఆటలో రెండున్నర సెషన్ల ఆట మాత్రమే సాధ్యమైంది.





## భారీ నష్టాల్లో సూచీలు

**ముంబయి:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు భారీ నష్టాల్లో ముగిశాయి. పశ్చిమాసియాలో మళ్లీ ఉద్రిక్తతలు రాజుకోవడం, చమురు ధరలు పెరగడం, అమెరికాలో వడ్డీ రేట్లు పెరుగుతాయన్న అంచనాలు ప్రపంచ మార్కెట్లతో పాటు మన మార్కెట్‌నూ పడేశాయి. సెన్సెక్స్ ఓ దశలో 800 పాయింట్ల నష్టపోగా.. మధ్యలో కోలుకున్నట్లు కనిపించింది. ఆఖరిలో మళ్లీ అమ్మకాల ఒత్తిడితో 700 పాయింట్ల నష్టపోయింది. సెన్సెక్స్ ఉదయం 73,421.61 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 74,243.34) వద్ద నష్టాల్లో ప్రారంభమైంది. రోజంతా నష్టల్లో కదలాడింది. ఇంట్రాడేలో 73,318.94 - 73,934.35 మధ్య చలించిన సూచీ.. చివరికి 719.08 పాయింట్ల నష్టంతో 73,524.26 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 243.70 పాయింట్ల నష్టంతో 23,123 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 95.70గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ట్రెంట్, ఇండిగో, రిలయన్స్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, టెక్ మహీంద్రా, బీఈఎల్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్‌బీఐ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 96.95 డాలర్ల వద్ద కొనసాగుతోంది. బంగారం ఔన్సు 4290 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.




## ఏఐ ఖర్చు.. కంపెనీలకే తెలియట్లేదట..

ప్రపంచవ్యాప్తంగా కొంతకాలంగా వినిపిస్తోన్న పదం కృత్రిమ మేధ. ఉత్పాదకతను పెంచుకునే లక్ష్యంతో రోజూవారీ కార్యకలాపాల్లో పలు కంపెనీలు ఏఐ వినియోగం వైపు మొగ్గుచూపుతున్నాయి. అయితే ఆ సంస్థలకు ఖర్చు తడిసిమోపెడవుతోంది. తమ మీద పడుతోన్న ఆ భారాన్ని ఇటీవల కాలంలో గుర్తిస్తోన్న కంపెనీలు.. ఏఐ వినియోగంపై పరిమితులు విధిస్తున్నాయి. ఏఐ బిల్లు ఎలా ఛార్జి చేస్తున్నారో కూడా కంపెనీలకే అవగాహన లేదని కేపీఎంజీ సర్వే వెల్లడించింది. కేపీఎంజీ.. టెక్ అంశాలపై విస్తృతంగా సర్వేలు చేపడుతుంటుంది. కేవలం 26 కంపెనీలకే ఈ ఏఐ ఖర్చుపై అవగాహన ఉందని ఆ సర్వేలో వెల్లడైంది. 22 సంస్థలకు అలాంటి అవగాహన ఏదీ లేదని, 50 శాతం వాటికి మాత్రం కొద్దిమేర స్పష్టత ఉందని పేర్కొంది. "ఇది ఇంతకుముందు వాడుకలో లేని వనరు. దీనిని సరిగా నిర్వహించాల్సిన అవసరం ఉంది" అని కేపీఎంజీ ఏఐ గ్లోబల్ హెడ్ స్టీవ్ చేజ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంత్రోపిక్, ఓపెన్ ఏఐ వంటి ఏఐ ప్రొవైడర్లు టోకెన్ ఆధారిత వినియోగంలోకి మారాయి. ఈ క్రమంలోనే వ్యయంపై చర్చ జరుగుతోంది. కృత్రిమ మేధను ఎంత వినియోగిస్తే.. అన్ని టోకెన్లు ఖర్చవుతాయి. ఏఐ వినియోగానికి టోకెన్లు కొలమానం అన్నమాట. తన ఉద్యోగులు ఏఐ టూల్స్ వాడేందుకు ఒక కంపెనీ లైసెన్స్ కొనుగోలు చేస్తే.. వారికి నిర్దిష్ట పరిమితిలో టోకెన్లు లభిస్తాయి. ఆ పరిమితి దాటితే.. టోకెన్ వాడకాన్ని బట్టి, అదనపు ఛార్జీలు పడతాయి. ఖర్చులు అధికంగా ఉండటంతో ఉబర్ సంస్థ ఒక సంవత్సరానికి కేటాయించిన ఏఐ బడ్జెట్.. రెండు నెలల్లోనే ఖర్చయిందని తెలుస్తోంది. దాంతో ఆ కంపెనీ ఉద్యోగులందరికీ ఏఐ వాడకంపై 1500 డాలర్ల పరిమితి విధించినట్లు సమాచారం. మరో కంపెనీ క్లాడ్ కోసం ఒక్క నెలలోనే సుమారు 500 మిలియన్ డాలర్లు ఖర్చు చేసినట్లు తెలిసింది. ఇంతవరకు రాబడిపై ఎలాంటి స్పష్టత లేకపోయినా, పలు టెక్ సంస్థలు ఏఐ మౌలిక సదుపాయాలపై భారీగా పెట్టుబడులు పెడుతోన్న తరుణంలో.. ఈ వ్యయాలపై చర్చ జరుగుతోంది.

## హర్మ్యూజ్ మరో నెల మూతపడినా ఢోకా లేదు : హర్‌దీప్ సింగ్

దేశంలో ఇంధన నిల్వలకు ఢోకా లేదని కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్‌దీప్ సింగ్ పురి వెల్లడించారు. హర్మ్యూజ్ జలసంధి మరోనెల రోజుల పాటు మూతపడి ఇంధన సరఫరాకు అవరోధం ఏర్పడినా 30 నుంచి 60 రోజుల పాటు ఆ షాక్‌ను భారత్ తట్టుకోగలదని, ఆ మేర ఇంధన నిల్వలు ఉన్నాయని పేర్కొన్నారు. సీఎన్ఎన్-న్యూస్ 18కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఈ మేరకు ఆయన మాట్లాడారు. వ్యూహాత్మక పెట్రోలియం నిల్వలు, రిఫైనరీ ఇన్వెంటరీలు, కమర్షియల్ స్టాక్స్‌తో కలిపి దేశంలో ప్రస్తుతం 76-80 రోజులకు సరిపోయే ఇంధన నిల్వలు ఉన్నాయని పురి అన్నారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా హర్మ్యూజ్ జలసంధి ద్వారా చమురు సరఫరాకు అంతరాయం ఏర్పడినా, భారతదేశం సులువుగా తట్టుకోగలదని పేర్కొన్నారు. గల్ఫ్ వెలుపల ఉన్న ఇతర చమురు ఉత్పాదక దేశాల నుంచి సరఫరాను పెంచడం, అలాగే మొజాంబిక్ నుంచి అదనపు గ్యాస్ సరఫరాను అందుకోవడం ద్వారా భారత్ తన ఇంధన భద్రతను మరింత బలోపేతం చేసుకుంటోందని హర్‌దీప్ సింగ్ పురి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో అదనపు ఎల్‌పీజీ కార్గోలను సరఫరా చేయడానికి యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వంటి కీలక భాగస్వామ్య దేశాలు సిద్ధంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు ఎక్కువ కాలం పాటు గరిష్ఠ స్థాయిలో కొనసాగే అవకాశం లేదని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రపంచ మార్కెట్లో అస్థిరత ఉన్న సమయంలో దేశీయంగా రిఫైనింగ్ సామర్థ్యాన్ని భారత్ నిరంతరం విస్తరిస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుతం 24 రిఫైనరీలను నిర్వహిస్తున్నామని వెల్లడించారు. చమురు ధరలు కనిష్ఠ స్థాయికి చేరినప్పుడు దాన్ని వినియోగించుకోవడంలో భారత్ విఫలమైందంటూ కొందరు చేస్తున్న విమర్శలపైన మంత్రి స్పందించారు. ముడిచమురును శాశ్వతంగా నిల్వ చేయలేమని, ఎప్పటికప్పుడు వాణిజ్య అవసరాల కోసం వినియోగిస్తూ.. దాన్ని తిరిగి భర్తీ చేస్తుండాలని చెప్పారు.

## గెలుపే నా టార్గెట్..

- నా కెప్టెన్సీ నాదే.. ఎవరి మాట నేను వినను
- టీమిండియా టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్




ఇండియా టీ20 టీమ్ కొత్త కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్ అఫీషియల్ గా అనౌన్స్ అయ్యాడు. సెలెక్షన్ కమిటీ మీటింగ్ లో 31 ఏళ్ల అయ్యర్ ను ఈ పొజిషన్ కు ఎంపిక చేశారు. మార్చి నెలలో ఇండియాకు టీ20 వరల్డ్ కప్ అందించి సక్సెస్ ఫుల్ గా నిలిచిన సూర్యకుమార్ యాదవ్ ప్లేస్ లో అయ్యర్ బాధ్యతలు తీసుకోబోతున్నాడు. ఈ కొత్త రెస్పాన్సిబిలిటీ పై శ్రేయాస్ అయ్యర్ స్పందిస్తూ, కెప్టెన్ అయ్యాను కదా అని తన పర్సనాలిటీని మార్చుకోవాల్సిన అవసరం లేదని చెప్పాడు. ఎవరి నీడలోనో ఉండటానికి తాను ఇష్టపడనని, ముంబై లో కఠినమైన క్రికెట్ ఎన్విరాన్ మెంట్ లో పెరిగిన పాత శ్రేయాస్ లాగే ఉంటానని స్పష్టం చేశాడు. ముంబై లో పెరగడం వల్ల చిన్నప్పటి నుంచి ఛాలెంజ్ లను ఫేస్ చేయడం అలవాట అయిందని అయ్యర్ ఒక ఈవెంట్ లో గుర్తు చేసుకున్నాడు. అక్కడ క్రికెట్ క్రేజ్ చాలా ఎక్కువని, స్ట్రీట్ లో ఆడే ప్రతి చిన్న పిల్లాడు ముంబై టీమ్ కు ఆడాలని కలలు కంటాడని చెప్పాడు. అటువంటి హై కాంపిటీషన్ నుంచి రావడం వల్లే తన మైండ్ సెట్ ఎప్పుడూ గెలవడం పైనే ఉంటుందని తెలిపాడు. ప్రతి మ్యాచ్ లో గెలవడం, కొత్త విషయాలు నేర్చుకోవడం తన అలవాటని, ఈ కంపిటీటివ్ నేచరే తనను ఈ స్టేజ్ కి తీసుకొచ్చిందని అన్నాడు. ఇప్పుడు వచ్చిన కెప్టెన్సీ ఒక గ్రేట్ ఛాలెంజ్ అని, దీన్ని లీడ్ చేయడానికి తాను రెడీగా ఉన్నానని హింట్ ఇచ్చాడు. శ్రేయాస్ అయ్యర్ కు కెప్టెన్సీ ఇవ్వడం పై బీసీసీఐ మాజీ ప్రెసిడెంట్, మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ పాజిటివ్ గా రెస్పాండ్ అయ్యాడు. అయ్యర్ బాగా పర్ఫార్మ్ చేశాడని, ఈ కెప్టెన్సీ రోల్ కు అతడు వంద పర్సెంట్ అర్హుడని ప్రశంసించాడు. అలాగే సూర్యకుమార్ యాదవ్ ను కెప్టెన్సీ నుంచి తీసేయడం అన్యాయం ఏమీ కాదని, సెలెక్టర్లు టీమ్ ఫ్యూచర్ ను దృష్టిలో ఉంచుకొని ఈ కఠినమైన నిర్ణయం తీసుకున్నారని గంగూలీ వ్యాఖ్యానించాడు. కొత్త కెప్టెన్‌గా శ్రేయాస్ అయ్యర్ కు ఐర్లాండ్ టూర్ ఫస్ట్ అసైన్ మెంట్ కాబోతోంది. అక్కడ ఇండియా టూ టీ20 మ్యాచ్ లు ఆడనుంది. అయ్యర్ డిసెంబర్ 2023 లో తన లాస్ట్ టీ20 మ్యాచ్ ఆడాడు.


# ఫిఫా వరల్డ్ కప్ సంగ్రామం

- జూన్ 11 నుంచి జులై 19 వరకు టోర్నీ
- 48 జట్లు, 104 మ్యాచ్‌లతో ఫిఫా వరల్డ్ కప్
- అమెరికా, మెక్సికో, కెనడా దేశాల్లో ఫిఫా సందడి
- 39 రోజులు ప్రపంచవ్యాప్తంగా ఫుట్‌బాల్ పండుగ



ఫుట్‌బాల్ ప్రేమికుల కలల వేదిక, ప్రపంచంలోనే అత్యంత ఆదరణ కలిగిన క్రీడా సంబరం ఫీఫా ప్రపంచకప్ మరోసారి సరికొత్త రికార్డులతో మన ముందుకురాబోతోంది. 2026లో జరగబోయే ఈ టోర్నమెంట్ కేవలం ఒక ఆట మాత్రమే కాదు, ఫుట్‌బాల్ చరిత్రలోనే సరికొత్త అధ్యాయం. ఇప్పటి వరకు మనం చూసిన ప్రపంచ కప్‌ల కంటే ఇది భిన్నంగా, భారీగా ఉండబోతోంది. ప్రపంచకప్ ఎందుకు ప్రత్యకమైందో తెలుసుకోవాలంటే ముందుగా దాని పరిమాణాన్ని చూడాలి. గతంలో 32 జట్లు మాత్రమే టోర్నీలో పాల్గొనేవి. కానీ ఈసారి ఏకంగా 48 జట్లు ట్రోఫీ కోసం పోటీ పడబోతున్నాయి. జట్ల సంఖ్య పెరగడంతో మ్యాచ్‌ల సంఖ్య కూడా 104కు చేరుకుంది. ఇది ఫుట్‌బాల్ ప్రపంచంలో అతి పెద్ద, సుదీర్ఘమైన టోర్నమెంట్‌గా నిలవనుంది. సుమారు 39 రోజుల పాటు ప్రపంచవ్యాప్తంగా ఉన్న క్రీడాభిమానులను ఈ టోర్నీ ఉర్రూతలూగించనుంది.

ఈ మెగా టోర్నీకి ఉత్తర అమెరికా ఖండంలోని మూడు దేశాలు కెనడా, మెక్సికో, యునైటెడ్ స్టేట్స్ సంయుక్తంగా ఆతిథ్యం ఇస్తున్నాయి. జూన్ 11న మెక్సికో సిటీలోని ప్రతిష్టాత్మకమైన మెక్సికో సిటీ స్టేడియంలో ఘనంగా ప్రారంభంకానుంది. ఆతిథ్య దేశం మెక్సికో తన సొంత గడ్డపై స్థానిక అభిమానుల కేరింత మధ్య తొలి మ్యాచ్ ఆడనుంది. జులై 19న న్యూయార్క్-న్యూజెర్సీ స్టేడియంలో ప్రపంచ విజేత ఎవరో తేలిపోనుంది. ఫుట్‌బాల్‌ను ప్రపంచవ్యాప్తంగా మరింత విస్తరించాలనే లక్ష్యంతో ఫిఫా జట్ల సంఖ్యను పెంచింది. దీని వల్ల మరిన్ని దేశాలకు ప్రపంచ క్ వేదికపై తమ ప్రతిభను చాటుకునే అవకాశం లభిస్తుంది. ఈ క్రమంలోనే కేప్ వెర్డే, కురాకో, జోర్డాన్, ఉజ్బెకిస్తాన్ వంటి దేశాలు తొలిసారిగా ప్రపంచకప్ బరిలోకి దిగుతున్నాయి. ఇది ఆయా దేశాల్లో ఫుట్‌బాల్ క్రీడాభివృద్ధికి గొప్ప ఊతాన్ని ఇస్తుంది. మొత్తం 48 జట్లను 12 గ్రూపులుగా విభజించారు. ఇవి ఏ నుంచి ఎల్ వరకు ఉన్నాయి. ప్రతి గ్రూపులో నాలుగు జట్లు ఉంటాయి. ప్రతి జట్టు తన గ్రూపులోని మిగిలిన మూడు జట్లతో తలపడుతుంది. గతంలో ఉన్న 8 గ్రూపుల స్థానంలో ఇప్పుడు 12 గ్రూపులను ఏర్పాటు చేశారు. ప్రతి గ్రూపులో నాలుగు జట్లు ఉంటాయి. ప్రతి గ్రూప్ నుంచి మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు నేరుగా నాకౌట్ దశకు చేరుకుంటాయి. వీరితోపాటు, 12 గ్రూపుల్లో ఉత్తమ ప్రతిభ కనబరచిన 8 మూడవ స్థాన జట్లు కూడా నాకౌట్ దశకు అర్హత సాధిస్తాయి. దీని వల్ల మొదటిసారిగా ప్రపంచకప్‌లో రౌండ్ ఆఫ్ 32 అనే కొత్త దశను ప్రవేశ పెట్టారు. అంటే టైటిల్ గెలవాలంటే ఒక జట్టు గతంలో లాగా 7 మ్యాచ్‌లు కాకుండా, ఈసారి 8 మ్యాచ్‌లు ఆడాల్సి ఉంటుంది.





## పెద్ది కలెక్షన్ల సునామీ

### 300 కోట్ల వసూళ్లకు చేరువలో వసూళ్లు

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా, బుచ్చిబాబు సానా దర్శకత్వంలో తెరకెక్కిన భారీ స్పోర్ట్స్ డ్రామా 'పెద్ది' బాక్సాఫీస్ వద్ద అద్భుతమైన ప్రదర్శన కొనసాగిస్తోంది. విడుదలైన తొలి రోజు నుంచే రికార్డు స్థాయి వసూళ్లు సాధిస్తున్న ఈ చిత్రం, ప్రపంచవ్యాప్తంగా కలెక్షన్ల వర్షం కురిపిస్తూ ట్రేడ్ వర్గాలను ఆశ్చర్య పరుస్తోంది. విడుదలైన మొదటి రోజే 'పెద్ది' ప్రపంచవ్యాప్తంగా రూ.135.36 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించి సంచలనం సృష్టించింది. ఆ తర్వాత రెండో రోజు రూ.46.44 కోట్లు, మూడో రోజు రూ.54.90 కోట్లు రాబట్టిన ఈ చిత్రం, తొలి మూడు రోజుల్లోనే రూ.236.7 కోట్ల గ్రాస్ మార్క్‌ను దాటింది. ఆదివారం కూడా అదే జోరు కొనసాగించిన 'పెద్ది' మొదటి వీకెండ్ ముగిసే సరికి ప్రపంచవ్యాప్తంగా రూ.292.5 కోట్ల గ్రాస్ వసూళ్లు సాధించినట్లు చిత్ర నిర్మాణ సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు సోషల్ మీడియాలో ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేస్తూ, సినిమాను 'బాక్సాఫీస్ ఛాంపియన్'గా అభివర్ణించింది. ముఖ్యంగా ఓవర్సీస్ మార్కెట్‌లో ఈ చిత్రం అద్భుతమైన స్పందనను అందుకుంటోంది. అమెరికా, ఆస్ట్రేలియా, యూకే వంటి కీలక మార్కెట్లలో రామ్ చరణ్‌కు ఉన్న క్రేజ్ మరోసారి ఈ వసూళ్ల ద్వారా స్పష్టమైంది. నాలుగు రోజుల్లోనే దాదాపు రూ.300 కోట్లకు చేరువైన ఈ సినిమా, వీక్‌డేస్‌లో కూడా ఇదే స్థాయిలో కలెక్షన్లు కొనసాగిస్తే త్వరలోనే రూ.500 కోట్ల క్లబ్‌లో చేరే అవకాశాలు ఉన్నాయని ట్రేడ్ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ 'అచ్చియమ్మ' పాత్రలో నటించారు. కన్నడ స్టార్ శివరాజ్‌కుమార్ కీలకమైన కోచ్ పాత్రలో కనిపించగా, జగపతిబాబు 'అప్పలసూరి'గా, దివ్యేందు శర్మ మరో ముఖ్యమైన పాత్రలో నటించారు.

## జీ కి దక్కిన వృషకర్మ శాటిలైట్ హక్కులు ?


తండేల్ తర్వాత అక్కినేని నాగచైతన్య కాంపౌండ్ నుంచి వస్తున్న ప్రాజెక్ట్ 'వృషకర్మ' మూవీకి విరూపాక్ష ఫేం కార్తీక్ దండు దర్శకత్వం వహిస్తున్నాడు. మైథలాజికల్ థ్రిల్లర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో లక్కీ భాస్కర్ ఫేం మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తోంది.. 2026 డిసెంబర్‌లో ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది. షూటింగ్ దశలో ఉన్న ఈ సినిమాకు సంబంధించిన ఆసక్తికర వార్త ఒకటి నెట్టింట రౌండప్ చేస్తోంది. వృషకర్మ శాటిలైట్‌రైట్స్‌ను పాపులర్ టీవీ ఛానల్ జీ తెలుగు దక్కించుకున్నట్టు సమాచారం. జీ తెలుగు భారీ మొత్తానికి వృషకర్మ శాటిలైట్ రైట్స్‌ను కొనుగోలు చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. దీనికి సంబంధించి త్వరలోనే అధికారిక ప్రకటన కూడా చేయనున్నారట మేకర్స్. వృషకర్మ లో 'లాపతా లేడీస్' ఫేం స్పర్శ్ శ్రీవాస్తవ విలన్‌గా కనిపించనుండటంతో.. ఇంతకీ క్రేజీ యాక్టర్‌ను డైరెక్టర్ కార్తీక్ దండు ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడన్నది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచుతోంది. ఈ మూవీని శ్రీ వెంకటేశ్వర సినీచిత్ర, సుకుమార్ రైటింగ్స్ బ్యానర్లపై స్టార్ డైరెక్టర్ సుకుమార్ బీవీఎస్ఎన్ ప్రసాద్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి అజనీష్ బి.లోక్‌నాథ్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.




# పెద్దిలో మంచి పాత్రను చేశా

### జాన్వీని ట్రోల్ చేయడం తగదన్న జగపతిబాబు

'పెద్ది' బాక్సాఫీస్ వద్ద రికార్డు స్థాయి వసూళ్లతో దూసుకుపోతోంది. సినిమాలో కీలక పాత్ర పోషించిన సీనియర్ నటుడు జగపతిబాబు తాజాగా ఓ ఇంటర్వ్యూలో పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రంలో 'అప్పలసూరి' పాత్రలో నటించిన జగపతిబాబు, 'పెద్ది' తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన సినిమా అని పేర్కొన్నారు. మధ్యలో ఎన్నో సినిమాలు చేసినప్పటికీ, ఈ సినిమా విడుదల కోసం ప్రత్యేకంగా ఎదురుచూశానని తెలిపారు. చిత్రం విడుదల తర్వాత ఒక ప్రముఖ దర్శకుడు తనకు ఫోన్ చేసి, 'ఇంత గొప్ప పాత్ర చేసినా మీ గురించి పెద్దగా చర్చ జరగడం లేదు. ఇదే పాత్రను మరో భాష నటుడు చేసి ఉంటే ఇప్పటికే ఎన్నో అవకాశాలు వచ్చేవని చెప్పినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఇండస్ట్రీలో నటులకు లభించే గుర్తింపు గురించి కూడా జగపతిబాబు మాట్లాడారు. 'చాలా సందర్భాల్లో పరభాష నటులకు ఎక్కువ గౌరవం దక్కుతుంది. నేను ఇతర భాషల్లో పని చేసినప్పుడు కూడా అలాంటి ఆదరణను చూశాను. అయితే నాకు దానిపై ఎలాంటి అసంతృప్తి లేదు. కానీ 'పెద్ది' కోసం నేను ఎంత కష్టపడ్డానో నాకు తెలుసు' అని అన్నారు. షూటింగ్ సమయంలో తన పాత్రకు వచ్చిన స్పందనను గుర్తుచేసుకుంటూ, ప్రతి సన్నివేశం పూర్తయిన తర్వాత యూనిట్ సభ్యులు చప్పట్లు కొట్టేవారని చెప్పారు. సినిమా కోసం నా శక్తి మేరకు పనిచేశాను. అందుకే ఈ పాత్రకు మరింత గుర్తింపు రావాలని కోరుకోవడంలో తప్పేమీ లేదు. ఈ సినిమా కోసం నేను నా ప్రాణం పెట్టాను. అందుకే గుర్తింపు అడిగే హక్కు నాకు ఉంది. మిగతా సినిమాల విషయంలో నేను ఎప్పుడూ ఇలా మాట్లాడలేదు అని స్పష్టం చేశారు. ఇక 'పెద్ది'లో హీరోయిన్ జాన్వీ కపూర్ పాత్రపై సోషల్ మీడియాలో వస్తున్న విమర్శల గురించి కూడా జగపతిబాబు స్పందించారు. నటీనటులను వ్యక్తిగతంగా లక్ష్యంగా చేసుకుని ట్రోలింగ్ చేయడం సరికాదని అన్నారు. జాన్వీ కపూర్ తనకు అప్పగించిన పాత్రను దర్శకుడు చెప్పిన విధంగానే చేసింది. ఒక పాత్ర లేదా కొన్ని సన్నివేశాలు ప్రేక్షకులకు నచ్చకపోవచ్చు. కానీ దాని కోసం నటిని వ్యక్తిగతంగా విమర్శించడం సరైంది కాదు. కొన్నిసార్లు మంచి ఉద్దేశంతో చేసిన అంశాలు కూడా ప్రేక్షకుల వద్ద ఆశించిన ఫలితాన్ని ఇవ్వకపోవచ్చు. అంతమాత్రానికే ఒక ఆర్టిస్టును మానసికంగా ఇబ్బంది పెట్టేలా ట్రోల్ చేయడం మంచిది కాదు. ఈ విషయంలో నేను పూర్తిగా జాన్వీకి మద్దతు ఇస్తానని చెప్పారు.






## రామాయణంలో భాగం కావడం అదృష్టం : కాజల్



సినీప్రియులందరి దృష్టి ప్రస్తుతం 'రామాయణ' మీదే ఉంది. బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా రూపొందుతోన్న ఈ సినిమాలో రణ్‌బీర్ కపూర్.. రాముడి పాత్రలో, సీతగా సాయి పల్లవి నటిస్తున్న సంగతి తెలిసిందే. నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తున్నారు. విలక్షణ నటుడు యశ్.. రావణుడిగా కనిపించనున్నారు. ఆయన సతీమణి మండోదరి పాత్రలో కాజల్ నటించనున్నట్లు ఎప్పటినుంచో వార్తలు వస్తున్నాయి. తాజాగా ఆమె ఈ విషయాన్ని అధికారికంగా వెల్లడించారు. ఓ అవార్డు వేడుకకు హాజరైన కాజల్ ఈ సినిమా గురించి మాట్లాడారు. తన కెరీర్లోనే ఇలాంటి బిగ్ ప్రాజెక్ట్ చేయడం మొదటిసారి అని అన్నారు. సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు చెప్పారు. భారీ స్థాయిలో 'రామాయణ' రానుంది. గతంతో నితేశ్ తివారీఈ చిత్రం గురించి మాట్లాడుతూ.. 5వేల సంవత్సరాలకు పైగా కోట్లాది హృదయాలను పాలిస్తున్న ఈ ఇతిహాసాన్ని తెర పైకి తీసుకురావడానికి దశాబ్దం నుంచి అన్వేషణ ప్రారంభించాం. మా చిత్రబృందం ఈ చిత్రం కోసం విశ్రాంతి తీసుకోకుండా పనిచేస్తూనే ఉంది. 2026 దీపావళికి మొదటి భాగం, 2027 దీపావళికి రెండో భాగాన్ని విడుదల చేయబోతున్నాం' అని అన్నారు. ఈ ఏడాది దీపావళికి మొదటి భాగం విడుదల కానుంది.

## హీరోయిన్లను గ్రామరస్‌గా చూపడం అలవాటే

ఇది టాలీవుడ్‌లోనే కొవె తక్కువని చెప్పాలి


జాన్వీకపూర్ పై ట్రోల్స్‌కు స్పందించిన నిత్యామీనన్

'పెద్ది' సినిమా విడుదలైన తర్వాత జాన్వీ కపూర్ పాత్ర చుట్టూ నెలకొన్న వివాదం ఇంకా చర్చనీయాంశం గానే కొనసాగుతోంది. సినిమాలో హీరోయిన్‌ను మరింత గ్లామరస్‌గా చూపించారంటూ సోషల్ మీడియాలో విమర్శలు వెల్లువెత్తడంతో ఈ అంశం పెద్ద చర్చకు దారి తీసింది. పలువురు నెటిజన్లు, సినీ ప్రముఖులు దర్శకులను ప్రశ్నిస్తుండగా, మరికొందరు జాన్వీ కపూర్‌కు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ వివాదంలో ఇప్పటికే నటీమణులు ఆషికా రంగనాథ్, డింపుల్ హయతి సహా పలువురు హీరోయిన్లు స్పందించి, హీరోయిన్‌లను విమర్శించడం కంటే దర్శకులను ప్రశ్నించాలని అభిప్రాయపడ్డారు. తాజాగా ఈ అంశంపై నటి నిత్యా మీనన్ తన అభిప్రాయాన్ని వెల్లడించారు. హీరోయిన్‌లను కేవలం గ్లామర్ కోణంలో చూపించడం ఒక్క తెలుగు సినీ పరిశ్రమకే పరిమితం కాదని, దాదాపు అన్ని చిత్ర పరిశ్రమల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోందని ఆమె అన్నారు. హీరోయిన్‌లను గ్లామర్ డాల్స్‌లా చూపించడం టాలీవుడ్‌లోనే ఎక్కువగా జరుగుతుందనడం సరైన అభిప్రాయం కాదు. ప్రతి ఇండస్ట్రీలోనూ ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి. ప్రేక్షకులను ఆకర్షించడానికి గ్లామర్ అవసరమనే భావనతో కొంతమంది దర్శకులు, నిర్మాతలు వ్యవహరిస్తున్నారు. సినిమాలు మరింత కమర్షియల్ అవుతున్న కొద్దీ కొన్ని సందర్భాల్లో హద్దులు దాటే పరిస్థితులు ఏర్పడుతున్నాయని నిత్యా మీనన్ పేర్కొన్నారు. అయితే ఈ విషయంలో కేవలం దర్శకులనే తప్పుబట్టడం సరైంది కాదని కూడా ఆమె అభిప్రాయపడ్డారు.



## బాలకృష్ణపై భోలా బాలయ్య గీతం విడుదల

పని చేసేవాళ్లని ప్రపంచం ఇష్టపడుతుంది. పని చేయడమన్నా, సమాజ సేవ అన్నా బాలకృష్ణకు ఎక్కడ లేని ఉత్సాహం వస్తుంది. ఆయన అభిమానులు ఆ విషయాన్నే స్ఫూర్తిగా తీసుకుని ముందడుగు వేస్తుండడం అభినందనీయం అన్నారు ప్రముఖ దర్శకుడు బోయపాటి శ్రీను. ఆయన ముఖ్య అతిథిగా ఆదివారం రాత్రి హైదరాబాద్‌లో భోళా బాలయ్య... పాట ఆవిష్కరణ వేడుక జరిగింది. అగ్ర కథానాయకుడు నందమూరి బాలకృష్ణ పుట్టినరోజుని పురస్కరించుకుని ఆయన వ్యక్తిత్వంపై రూపొందిన గీతమిది. పాట విడుదల అనంతరం బోయపాటి శ్రీను మాట్లాడుతూ 'తెరపై మంచి చేసే హీరోని చూసి వెళ్లిపోవడం కాదు. ఆయన చేసిన ఆ మంచిని స్ఫూర్తిగా తీసుకోవాలి. బాలకృష్ణ అభిమానులు ఆ దిశగానే సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. బాలకృష్ణ అంటే ఏమిటో నేను ఇప్పటికే సినిమాలతో చూపించా. ఆయన అభిమానులు ఏటా పుట్టినరోజు వేడుకని ఓ పండుగలా చేసుకుంటారు. భోళా బాలయ్య పాట చాలా బాగుంది' అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.బి.కె. హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు అనంతపురం జగన్, గీత రచయిత దివాకర్ అమిలినేని, గాయకుడు కరీముల్లా, సంగీత దర్శకుడు ఈశ్వర్ దత్తు తదితరులు పాల్గొన్నారు.



EDITOR, Printed Owned by M. C. Seenivasulu, # 39-303, VADDEGERI (V), Kurnool (Dist), AP - 518001. And Published At NAVEENA OFFSET PRINTERS, # 39-303,VADDEGERI (V), Kurnool (Dist), AP - 518001. RNI NO. APTEL/2017/73449, Email Id : :chaithanyam444@gmail.com. Cell No: +91 98851 94334